తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
9493669669, 9391230209

వరంగల్ సంపుటి : 2 సంచిక : 186 బుధవారం 14 - 08 - 2024 పేజీలు : 08 వెల : 5

## ప్రాజెక్టుల రీడిజైనింగ్ పేరుతో
# భారీ దోపిడీ



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : సీతారామ ప్రాజెక్టును ఈనెల 15న ప్రారంభించనున్నట్లు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఆ రోజున మూడు పంప్ హౌస్‌లను ఓపెన్ చేయబోతున్నట్లు మంత్రి తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇరిగేషన్ శాఖను గాడిలో పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రాజెక్టులను నాశనం చేశారని, లక్ష కోట్లు ఖర్చు పెట్టి డబ్బులు వృథా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం రూ.లక్ష కోట్లు, పాలమూరు రంగారెడ్డికి రూ. 23వేల కోట్లు, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ. 7వేల కోట్లు ఖర్చు చేసినా ఎస్ఎల్బీసీ, డిండి ఇరిగేషన్, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టుల ద్వారా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు తేలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎద్దేవా చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ మిగతా 2లో...

## బాన్సువాడలోనూ
# ఉప ఎన్నిక తప్పదు



- పోచారంకు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం
- నియోజకవర్గ నేతలతో కెటీఆర్ చిట్‌చాట్

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : బాన్సువాడ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ మారిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు. బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన పార్టీ శ్రేణులు నందినగర్ నివాసంలో కేటీఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా వారితో ఆయన మాట్లాడారు. పోచారం శ్రీనివాస్ రెడ్డిని అన్ని రకాలుగా గౌరవించినప్పటికీ పార్టీని వీడటం ఆయనకే నష్టమని కేటీఆర్ చెప్పారు. కార్యకర్తల కష్టం మీద గెలిచి ఆ తర్వాత స్వార్థం కోసం పార్టీని వీడటం కార్యకర్తలను బాధించిందన్నారు. అయితే కష్ట కాలంలో పార్టీకి ద్రోహం చేసిన వాళ్లు ఎంత పెద్ద వాలలైనా సరే వదిలిపెట్టేది లేదని వారికి కచ్చితంగా కార్యకర్తలు బుద్ధి చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు. మిగతా 2లో



## త్వరలోనే మంత్రివర్గ విస్తరణ
# ఐదుగురికి ఉద్వాసన..?

బెంగళూరు, తెలంగాణ ముచ్చట్లు : రాష్ట్ర ప్రభుత్వంలో అవినీతి ఆరోపణలు కొనసాగుతున్న నేపథ్యంలోనే మం త్రివర్గ విస్తరణ అంశం తెరపైకి వచ్చింది. త్వరలోనే మంత్రివర్గ విస్తర ణ చేయాలని అధి ష్టానం సూచించి నట్టు తెలుస్తోంది. ఐదుగురిని కేబినెట్ నుంచి తొల గించి ఆరుగురి ద్వారా భర్తీ చేయాల ని భావిస్తున్నారు. ముఖ్యమంత్రి సిద్దరామయ్యకు ఆప్తుడిగా ముద్ర పడిన నగరాభి వృద్ధిశాఖ మంత్రి బైరతి సురేశ్, ఉన్నత విద్యాశాఖ మంత్రి డాక్టర్ ఎంసీ సుధాకర్, అబ్కారి మంత్రి ఆర్‌బీ తిమ్మాపుర, సహకారశాఖ మంత్రి రాజణ్ణ, ప్రజా పాలన, హజ్‌శాఖ మిగతా 2లో...



# ముగిసిన కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు : ఈ మోదీ పాలనలో దేశంలో రైలు పట్టా లు తప్పడం అనవాయితీగా మారిందని ఏఐసీ సీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఎద్దేవా చేశారు. ఈ వరుస రైలు ప్రమా దాల వల్ల కోట్లాది మంది ప్రయా ణికులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి విపత్తుల కార ణంగా ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కూడా అందడం లేదని ఆందోళన చెందారు. ఈ నేప థ్యంలో ఆ యా అంశాలను ప్రచారా స్త్రాలుగా మలుచుకుని ప్రజల్లోకి వెళ్లాలని పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పిలుపునిచ్చారు.

**ముగిసిన భేటీ..**

న్యూఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన విస్తృత స్థాయి సమావేశం మంగళవారం ముగిసింది. ఈ సమావేశం లో వివిధ అంశాలపై కూలంకు షంగా చర్చించారు. ఆ క్రమంలో వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. వాటితో పాటు సం స్థాగత విషయాలు, జాతీయ ప్రాము ఖ్యత కలిగిన వివిధ అంశాలపై పార్టీ శ్రేణులతో మల్లికార్జున ఖర్గే చర్చించారు. సెబి, అదానీల మధ్య అనుబంధంపై సమగ్ర దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందని ఈ మిగతా 2లో...

# నాకు అవకాశం ఇవ్వండి

## కాంగ్రెస్ మహిళ నేత విజ్ఞప్తి



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దేశంలో రాష్ట్రం లో అద్భుతంగా పనిచేస్తోందని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు అన్నారు. మంగళవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గత ఎనిమిది నెలల కాలంలో రేవంత్ రెడ్డి అద్భుతమైన పాలన అందించారన్నారు. కాంగ్రెస్ మాత్రమే మహిళలకు న్యాయం చేస్తుందన్నారు. ఇందిరా గాంధీ, సోనియా 2లో



# మా అబ్బాయి తప్పేమీ లేదు

విజయవాడ, తెలంగాణ ముచ్చట్లు : ఏపీలో రెడ్ బుక్ రాజ్యాం గం నడు స్తోందని మాజీ మంత్రి జోగి రమేష్ వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. "మా అబ్బాయి ఎటువంటి తప్పు చేయలేదు. అగ్రి గోల్డ్ భూముల విషయంపై బహి రంగ చర్చకు సిద్ధం. మా కుటుంబం ప్రమేయం ఉన్నట్లు నిరూపిస్తే ఎటువంటిచర్యలకు అయినా సిద్ధం. మా వాడు విదేశాల్లో చదువుకుని ఇక్కడకు వచ్చాడు. చంద్రబాబు రాజకీయాలకు మా వాడిని బలి చేస్తున్నారు. మీకు, మీఇంట్లో పిల్లలు ఉన్నారనేది గుర్తు ఉంచుకోండి. ఇక్కడితో అయి పోదు..మాకు కూడా సమయం వస్తుంది" అని ఆయన అన్నారు. చంద్రబాబు అక్రమ కేసులతో వేధిస్తే భయపడ మని స్పష్టం చేశారు. ఆనాడు కూడా జగన్మోహన్ రెడ్డిని టీడీపీ వాళ్లు బూతులు తిట్టారని..ఆఅంశాలను చంద్రబాబుకు వివరించడానికే వాళ్ల ఇంటికి వెళ్లానని తెలిపారు. దానిని దాడిగా చిత్రీకరించి అడ్డుకున్నారన్నారు. మిగతా 2లో...

# ఆదాని మోడీ బినామీ

## షర్మిల సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,తెలంగాణముచ్చట్లు : ఎన్నికల ఫలితాలపై జూన్‌లో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో రివ్యూ చేశారని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం అనంతరం షర్మిల మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై చర్చ జరిగిం దన్నారు. దేశ వ్యాప్త కార్యాచరణ సిద్ధం చేస్తున్నారని.. అన్ని రాష్ట్రాల పీసీసీ చీఫ్‌ల నుంచి అభిప్రాయాలు తీసుకున్నారని తెలిపారు. సవివరంగా, ప్రజాస్వామ్య బద్ధంగా అందరి అభిప్రాయాలను గౌరవించే సంప్రదాయం ఒక్క కాంగ్రెస్ పార్టీలోనే ఉందన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో జరిగిన పరిణామాలపై చర్చ జరిగిందన్నారు. కులగణన అంశంపై పార్లమెంట్‌లో కాంగ్రెస్ లేవనెత్తిం దని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని బీజేపీ గౌరవించడం లేదని విమర్శించారు. బీజేపీ ఏకపక్ష నిర్ణయాలపై దేశ వ్యాప్త పోరాటాలకు సిద్ధం అవుతున్నామన్నారు. బీజేపీ మైనారిటీల మనోభావాలను దెబ్బ తీసిందన్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణ మీద బీజేపీ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. వక్ఫ్ చట్ట సవరణతో మైనార్టీల మనోభావాలను దెబ్బతీసేలా చర్యలు తీసుకుందని వ్యాఖ్యలు చేశారు. సెబీ ఆదాని 2లో

## తెలంగాణలో మూడ్రోజుల పాటు
# వర్షాలు
### - హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణలో రాగల మూడురోజుల పాటు తేలికపాటి మోస్తరు వర్షాపాతం కురిసే నవోదయ్యే ఛాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. సోమ వారం నాటి ద్రోణి రాయలసీమ కొమొ రిన్ ప్రాంతం వరకు విస్తరించి సముద్రమట్టానికి 0.9 కిలో మీటర్ల ఎత్తులో కొనసాగుతుందని పేర్కొంది. మంగళవారం నుంచి బుధవారం ఉదయంవరకు పలుచోట్ల ఉరుములు, మెరుపులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. శుక్రవారం వరకు పలు జిల్లాల్లో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకా శాలున్నాయని చెప్పింది. ఇదిలా మిగతా 2లో...

# తెలంగాణ డెయిరీని బొందపెట్టే కుట్ర



- నాలుగు నెలలైనా పాడి రైతులకు చెల్లింపులేవీ
- కాంగ్రెస్ తీరుపై మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శలు

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ డెయిరీని బొంద పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర వలస కూలీలుగా వెళ్లే పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టిస్తోంది అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి 15 రోజులకు ఒకసారి పాడి రైతులకు డబ్బులు చెల్లించేవాళ్లం. కాంగ్రెస్ హయాంలో 2లో

## గ్రేటర్‌లో కొనసాగుతున్న
# ఆపరేషన్ 'హైడ్రా'



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : గ్రేటర్‌లో ఆపరేషన్ హైడ్రా కొనసాగుతోంది. మంగళవారం నాడు జీహెచ్ఎంసీలో చెరువులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నల్లచెరువులో కబ్జాలకు పాల్పడితే సహించేది లేదని హైడ్రా కమిషనర్ హెచ్చరించారు. చెరువు పర్యవేక్షణకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించనున్నట్లు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సోమవారం కమిషనర్ రంగనాథ్‌ను కలసి ఉప్పల్ నల్ల చెరువులో జరుగుతున్న కబ్జాల గురించి వివరించిన విషయం తెలిసిందే. దీంతో రంగనాథ్ మంగళవారం ఉప్పల్లోని ఎమ్మెల్సీ తీన్ మార్ మల్లన్న, పరమేశ్వర్ రెడ్డి వజ్రేష్ యాదవ్, మిగతా 2వ పేజీలో..

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# సంపాదకీయం

## నా నల్గొండను బంగారు కొండ చేయగల టన్నెల్!

నల్గొండతో నాది పేగుబంధం, ప్రేమబంధం. నేను ఎక్కడున్నా నల్గొండ పేరు వినబడితే, నల్గొండ మనిషి కనబడితే ఎమోషన్ అయిత. నల్గొండ క్లాక్ టవర్ నుంచి స్టాట్యూ ఆఫ్ లిబర్టీ దాక ఒకటే ఫీలింగ్. అందుకే నాకు పదవులకన్నా నల్గొండ ప్రజలు ముఖ్యం. అందరికీ రాజకీయం కావాలి, గెలుపోటములు కావాలి. కానీ, నాకు నల్గొండ కావాలి, నా నల్గొండ జనం కావాలి. నా ముప్పై యేండ్ల ప్రజాజీవితంలో ఏనాడు నల్గొండ ప్రజల ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేయలేదు. అది నా రక్తంలోనే లేదు. ఆనాడు టీడీపీ ప్రభుత్వం పులిచింతల ప్రాజెక్టు కట్టి నల్గొండను ఎడారిగా మార్చే ప్రయత్నం చేస్తే తీవ్రంగా ప్రతిఘ టించిన కేసులు పెడితే జైలుకు పోయిన. కోర్టు మెట్లెక్కిన. ఆనాడు టీడీపీ ప్రభుత్వం నల్గొండ ప్రజల ఉసురుపోసుకుంటున్నదని భావించి కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవడం కోసం అహర్నిశలు శ్రమిం చిన కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన. కానీ పదవుల కోసం ఏనాడు వెంపర్లాడలేదు. పైపెచ్చు చంద్రబాబు ప్రారంభించిన పులిచింతల ప్రాజెక్టును ఆనాడు స్వర్గీయ డా.వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రారంభించేందుకు పూనుకుంటే, ముఖ్యమంత్రి అనికూడా చూడకుండా, నా నల్గొండకు నష్టం జరుగుతుందని ప్రశ్నించిన కొందరు ముఖ్యమంత్రిని అలా ఎదురించి మాట్లాడుతారా అంటూ దీర్ఘాలు తీసినా వెనకడుగు వేయలేదు. వైయస్ఆర్‌ను పట్టుకొని మీరు పులిచింతల కడితే నా నల్గొండకు శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (యస్.యల్.బీ.సీ) టన్నెల్ తవ్వి నీళ్లు ఇవ్వాలని నిలదీసిన. “వెంకట్ రెడ్డి గారు అది సాధ్యమయ్యే పనికాదు. ఇంకా ఏదైనా అడిగితే చేస్తా,” అని చెప్పగానే నా రాజీనామాను ఆమోదించమని అడిగిన. అప్పుడు వైయస్ఆర్– “వెంకట్ రెడ్డి మొండిఘటం ఉన్నడు. నీటిపారుదల ఇంజనీర్లతో సమావేశం ఏర్పాటు చేయండి” అని సీఎంఓ అధికారులకు ఆదేశాలిచ్చారు. మరుసటి సమావేశంలో ప్రాజెక్టుకు ఆమోదం తెలపడమే కాదు, 11.08.2005 రోజున రూ.2,292 కోట్లు మంజూరీ చేస్తూ జీవో ఎం.ఎస్ నెం.147 ఇచ్చారు. ఇది నా గురించి నేను చెప్పుకుంటున్న విషయం కాదు. దశాబ్దాలుగా ఫ్లోరైడ్ రక్కసికి బలవుతున్న నా తోటి నల్గొండ బిడ్డలను జీవచ్ఛవాలుగా చూడలేక బ్రతికించుకోవాలని ప్రారంభమైన నా రాజకీయ ఆశయానికి దట్టీ కట్టిన సందర్భం. చేండ్లన్నీ బీళ్లుగా మారి, ఉపాధి లేక ఊపిరి విడుస్తున్న మూగజీవాల బాధ చూడలేక అందుకున్న పోరాటానికి దక్కిన ప్రతిఫలం. నేను రాజకీయ మార్గం ఎంచుకోవడానికి ప్రధాన కారణం నా జిల్లా ప్రజలను కరువు నుంచి, ఫ్లోరైడ్ నుంచి విముక్తి లభించాలనే. అందుకే, ఆనాటి ముఖ్యమంత్రి స్వర్గీయ డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి ఎస్.ఎల్.బీ.సీ జీవో విడుదల చేయాలని అధికారులను ఆదేశించినప్పుడు నేను పడిన సంతృప్తి నా గుండెల్లో ఇంకా తడిగానే ఉంది. అయితే దేవుడు వరమిస్తే కాలం శాపం పెట్టినట్టు వై.యస్ మరణం, ఆ తర్వాత వచ్చిన కిరణ్ కుమార్ రెడ్డితో, తెలంగాణ కోసం పోరాట వైరం, స్వరాష్ట్రం కోసం మంత్రి పదవికి రాజీనామా చేయడం వల్ల ప్రాజెక్టు ఇబ్బందుల్లో పడింది. ఆ సంగతి అటుంచితే పోరాడి సాధించుకున్న రాష్ట్రంలోనైనా నా ఎస్.ఎల్.బీ.సీ సొరంగం పూర్తవుతుందనుకుంటే నా మీద రాజకీయ కక్షతో గత ముఖ్యమంత్రి కేసీఆర్ పదేండ్లలో పట్టుమని పది రూపాయలు ఇవ్వకుండా టన్నెల్ పనులను పడావు పెట్టారు. నల్గొండ నుంచి అసెంబ్లీ దాక నేను అడగని వేదిక లేదు, చెయ్యని పోరాటం లేదు. రాజకీయంగా ఎన్నో పదవులు పొందినా, అసెంబ్లీ నుంచి పార్లమెంట్ దాక ఎన్నో కమిటీల్లో మెంబర్‌గా ఉన్నా ఎస్.ఎల్.బీ.సీ టన్నెల్ పూర్తి కాలేని బాధ మాత్రం నన్ను నిత్యం వేధించేది. మంచి తలిస్తే భగవంతుడే పూనుకుంటాడనే పెద్దల మాట నా విషయంలో నిజం అయ్యింది. అనుకున్నట్టుగానే డిసెంబర్ 2023లో తెలంగాణ ప్రజలు తిరుగులేని మెజార్టీతో కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారు. దాదాపు రెండు దశాబ్దాలుగా నా గుండెను తొలుస్తున్న ఎస్.ఎల్.బీ.సీ పెండింగ్ గాయానికి ఎన్నికల ఫలితాలు చికిత్స చేసినట్టే అనిపించింది. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు “వెంకన్నా! సోనియమ్మ, రాహుల్‌గాంధీ గారు నీకు మంత్రి పదవి ఇవ్వమ న్నరు నీకు నచ్చిన రోడ్లు భవనాల శాఖతో పాటు సినిమాటోగ్రఫీ శాఖ ఇస్తున్నా” అని చెప్పగానే వారికి ఒకటే విజ్ఞప్తి చేసిన, “నాకు మంత్రిపదవి కన్నా నా నల్గొండ బిడ్డల గుండెల్లో నన్ను నిలబెట్టే ఎస్.ఎల్.బీ.సీ ప్రాజెక్టు కావాలి” అని అడిగిన. యువకుడైనా, మాజీ ముఖ్యమంత్రి వై.యస్.ఆర్ లా హృదయం కలిగిన నాయకుడు రేవంత్‌రెడ్డి గారు. ఆయన ఒక్కటే మాట చెప్పిండు, “నీ ఎస్.ఎల్.బీ.సీ ప్రాజెక్టు పూర్తయ్యేంతవరకు నీ వెనక ప్రభుత్వం ఉంటుంది,” అని భరోసా ఇచ్చారు. అనడమే కాదు పనులకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా గ్రీన్ ఛానెల్‌కు ఆదేశాలు ఇచ్చారు. అంతేకాదు– ప్రాజెక్టుకు సంబంధించిన సమస్యలపై రివ్యూలు నిర్వహించారు. నేను కూడా నీతోవచ్చి ఎస్.ఎల్.బీ.సీ ప్రాజెక్టు పనులను పరిశీలిస్తానని చెప్పారు. చెప్పడమే కాదు సొరంగం పనులు ఆగిపోవడా నికి ప్రధాన కారణమైన బేరింగ్, రింగ్ గేర్, అడాప్టర్ అమెరికాలో దొరుకుతుందంటే– స్వయంగా వారి అమెరికా టూర్ డెలిగేషన్‌లో నన్ను రమ్మని అమెరికాకు తీసుకువచ్చారు.

## తెలంగాణ డెయిరీని బొందపెట్టే కుట్ర

నాలుగు నెలలకు ఒకసారి ఇస్తున్నారు. మరో నాలుగు నెలలు గడిచినా డబ్బులు ఇవ్వట్లేదు. డబ్బులు ఇవ్వకపోతే పాడి రైతు ఎలా బతుకుతాడు..? దాణా ఎక్కడ్నుంచి తెస్తాడు..? పాల ఉత్పత్తి ఎలా సాధ్యమవుతుందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని శ్రీనివాస్ గౌడ్ నిలదీశారు. రాష్ట్రంలో పాలకు బాగా డిమాండ్ ఉంది. ఒక్క హైదరాబాద్‌లోనే 30 లక్షల లీటర్లు అవసరం. 5 లక్షల లీటర్లు కూడా సేకరించలేకపోతున్నారు. ఈ 5 లక్షల లీటర్లలో 50 శాతం కేవలం మహబూబ్‌నగర్ జిల్లా నుంచే వస్తున్నాయి. మిగతా 25 లక్షల లీటర్ల పాలు ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ డైయిరీని మూసేయాలని కుట్ర జరగుతోంది. ఏపీ డెయిరీని ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తుంది. గుంటూరు, విజయవాడ నుంచి పాలు వస్తున్నాయి. అవి కల్తీవో.. మంచివో తెలియని పరిస్థితి ఉంది. యూరియాతో పాలు తయారు చేస్తున్నట్లు గతంలో వార్తలు వచ్చాయని శ్రీనివాస్ గౌడ్ గుర్తు చేశారు. కల్తీ పాలతో క్యాన్సర్ వస్తుందని డాక్టర్లే చెబుతున్నారు. కల్తీ పాలు తెచ్చి హైదరాబాద్‌లో తాగిస్తున్నారు. దీంతో ప్రాణాలు పోతాయి. విషపూరితమైన పాలు తాపేందుకు ఇతర డెయిరీలను ప్రోత్సహిస్తున్నారు. తెలంగాణ డెయిరీని బొందపెట్టి ఆంధ్రా డెయిరీని పైకి లేపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందువల్లే తెలంగాణ డెయిరీకి ప్రోత్సహకాలు ఇవ్వడం లేదు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ డెయిరీని కాపాడుకున్నాం. సకాలంలో దాణా ఇచ్చాం. సబ్సిడీ మీద బర్రెలు, ఆవులను ఇచ్చారం. ఇప్పుడు సబ్సిడీ, దాణా పోయింది. పాలు పోసిన రైతులకు పైసలు ఇవ్వట్లేదు. నెయ్యిని మురగబెడుతున్నారు. యాదాద్రికి, తిరుపతికి, వేములవాడకు ఇవ్వొచ్చు కదా.. ఈ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేస్తోంది అని శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు.

## ప్రాజెక్టుల రీడిజైనింగ్ పేరుతో భారీ దోపిడీ

నిర్లక్ష్యం వల్ల సీతారామ ప్రాజెక్టు వ్యయం పెరిగింది కానీ ఆయకట్టు పెరగలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. రాజీవ్, ఇందిరాసాగర్‌లకు గత కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2వేల కోట్లు ఖర్చు పెట్టిందని, బీఆర్ఎస్ ప్రభుత్వం మరో రూ.1,500కోట్లు ఖర్చు పెడితే పూర్తయ్యేవని మంత్రి చెప్పారు. కానీ రీడిజైనింగ్ పేరుతో సీతారామ ప్రాజెక్టులో భారీ దోపిడీ జరిగిందని మంత్రి ఆరోపించారు. సీతారామ ప్రాజెక్టు 90శాతం పనులు పూర్తయ్యాయని మాజీ మంత్రి హరీశ్ రావు అనడం హాస్యాస్పదంగా ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కేసీఆర్ హయాంలో కేవలం 39శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయని చెప్పుకొచ్చారు. సీడబ్ల్యూసీ పర్మిషన్ తామే తీసుకొచ్చినట్లు హరీశ్ రావు చెప్తున్నారు, కానీ ఇంతవరకు సీడబ్ల్యూసీ అనుమతులే రాలేదని మంత్రి వెల్లడించారు. అసలు రాజీవ్, ఇంధిరా సాగర్‌లను మార్చి సీతారామ ప్రాజెక్టు చేపట్టడమే తప్పుడు నిర్ణయమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బాన్సువాడలోనూ ఉప ఎన్నిక తప్పదు

కాంగ్రెస్‌లోకి వెళ్లిన తర్వాత పోచారం శ్రీనివాస్ రెడ్డిని కనీసం అడిగిన వాళ్లు కూడా లేని దయనీయ పరిస్థితి వచ్చిందని చెప్పారు.రేవంత్ రెడ్డి పరిపాలన సమర్థత ఏంటో ప్రజలకు తెలిసిపోయిందని? మార్పు పేరుతో జనాన్ని ఏమారుస్తున్నారని కేటీఆర్ మండిప డ్డారు. బాన్సువాడ ఉప ఎన్నికల్లో కచ్చితంగా పోచారం ను ఓడిస్తామని చెప్పారు. త్వరలోనే ప్రశాంత్ రెడ్డి, ఇతర పార్టీ సీనియర్ నాయకులు సహా తాను బాన్సువాడలో పార్టీ శ్రేణులతో సమావేశం ఏర్పాటు చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. పార్టీని మోసం చేసి నాయకులు వెళ్లిపోయినప్పటికీ కార్యకర్తలు మాత్రం పార్టీ వీడలేదని బీఆర్ఎస్‌కు కార్యకర్తలే కొండంత అండ అని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు. ఉప ఎన్నికల్లో కచ్చితం గా పార్టీ మారిన వ్యక్తులకు ప్రజలు బుద్ధి చెబుతారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. గులాబీ జెండా మీద గెలిచిన పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ వీడినా? గ్రామాల్లో పార్టీ కార్యకర్తలంతా బీఆర్ఎస్ పార్టీతోనే ఉన్నారని పార్టీ శ్రేణులు కేటీఆర్‌కు తెలిపారు.

## మా అబ్బాయి తప్పేమీ లేదు

తప్పకుండా న్యాయం గెలుస్తుందన్నారు. మావాడి పాత్ర లేదని రుజువు అవుతుంది అని జోగి రమేష్ స్పష్టం చేశారు.

ఇదీ జరిగింది...

కాగా... అగ్రిగోల్డ్ భూముల కొనుగోలు వ్యవహారం కేసులో మాజీ మంత్రి జోగి రమేశ్ కుమారుడు జోగి రాజీవ్‌ను ఏసీబీఅధికారులు మంగళవారం అరెస్టు చేశారు. ఈ కేసులో ఆయన నిందితుడిగా ఉండడంతో అదుపులోకి తీసుకున్నారు. కాగా ఈ కేసులో కొందరు నిందితులు ఉన్నారు. 1. జోగి రాజీవ్, 2. జోగి సోదరు డు వెంకటేశ్వరరావు, 3. అడుసుమిల్లి మోహన రంగ దాసు, 4. వెంకట సీతామహాలక్ష్మీ, 5. సర్వేయర్ దేదీప్య 6. మండల సర్వేయర్ రమేశ్, 7. డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్, 8. విజయవాడ రూరల్ ఎమ్మార్వో జాహ్నవి, 9. విజయవాడ రిజిస్ట్రార్ నాగేశ్వరరావులు ఈ జాబితాలో ఉన్నారని అధికారులు తెలిపారు. కాగా మిగతా వారిని పోలీసులు త్వరలో విచారించే అవకాశం ఉంది. జయవాడ రూరల్ మండలంలోని అంబాపురం లో అగ్రిగోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ వ్యవహారంలో జోగి కుటుంబం అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. ఆయ న అక్రమాలపై ఏడాది క్రితం అగ్రిగోల్డ్ యాజమాన్యం ఫిర్యాదు చేసినప్పటికీ వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేసులో కదలిక వచ్చింది. అంబాపురంలో సర్వే నెం. 88లోని 2160 గజాల అగ్రిగోల్డ్ స్థలాన్ని సీఐడీ గతం లోనే అటాచ్ చేసింది.

వేరేవారి పేరుపై నకిలీ రిజిస్ట్రేషన్ చేసి మళ్లీ తమ పేరిట రిజిస్ట్రేషన్ చేసేందుకు జోగి రమేష్ కుట్ర చేసినట్లు రెవెన్యూ నివేదికలో తేటతెల్ల మైంది. వేరేవారి దగ్గర నుంచి ఈ స్థలాన్ని జోగి రమేష్ కుమారుడు జోగి రాజీవ్, జోగి సోదరుడు వెంకటేశ్వర రావు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. మళ్లీ ఈ స్థలాన్ని విజయవాడకు చెందిన వేరే వారికి అమ్మేశారు. ఈ విషయంలో తమ పేరు బయటకు రాకుండా జాగ్రత్త పడ్డారు. ఈ మొత్తం వ్యవహారంలో అప్పటి మంత్రి జోగి రమేష్ ఉన్నారని అధికారులు చెబుతున్నారు. మొత్తం రూ. 7 కోట్లు విలువైన స్థలం కబ్జా అయినట్లు అధికారులు లెక్క తేల్చారు.

## త్వరలోనే మంత్రివర్గ విస్తరణ.. ఐదుగురికి ఉద్వాసన..?

మంత్రి రహీంఖాన్‌ను తొలగించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే నాగేంద్ర రాజీనామాతో ఒక స్థానం ఖాళీగా ఉంది. వీటితో కలిపి ఆరు స్థానాలు భర్తీ చేసే అవకాశాలు ఉన్నాయి. అయితే భద్రావతి ఎమ్మెల్యే సంగమేశ్‌కు కేబినెట్‌లో చోటు ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా భద్రావతిలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి లక్ష్మీ హెబ్బాళ్కర్ ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. మంత్రివర్గ విస్తరణ జరిగితే సంగమేశ్ మంత్రి అవుతారన్నారు.

## గ్రేటర్‌లో కొనసాగుతున్న ఆపరేషన్ 'హైడ్రా'

ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డితో కలిసి నల్లచెరువును పరిశీలించారు. నల్ల చెరువులో కబ్జాలను, ఆక్రమణలు పూర్తిగా తొలగించడంతో పాటు చెరువు పరిరక్షణ కోసం హైడ్రా పనిచేస్తుందని తెలిపారు. చెరువులను, నాలాలను, ఇతర ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి కబ్జాలకు పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు.

## తెలంగాణలో మూడ్రోజుల పాటు వర్షాలు

ఉండగా.. గడిచిన 24 గంటల్లో హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తెలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ములుగు, జయశంకర్, నల్గొండ, హైదరాబాద్ జీహెచ్ఎంసీలో వర్షం కురిసింది. అత్యధికంగా హైదరాబాద్ నగర పరిధిలోని ఖైరతాబాద్‌లో 8.3 సెంటీమీటర్ల వర్షాపాతం రికార్డయ్యింది.

## ముగిసిన కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

సందర్భంగా స్పష్టం చేశారు.

**జేపీసీ ఏర్పాటు చేయాలి..**

అలాగే స్టాక్ మార్కెట్లో చిన్న పెట్టుబడిదారుల నగదు ప్రమాదంలో పడకూడదని పేర్కొన్నారు. ఈ మోదీ ప్రభుత్వం తక్షణమే సెబీ చైర్‌పర్సన్‌తో తన పదవికి రాజీనామా చేయించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశంలో జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, తగ్గుతున్న గృహ పొదుపు సమస్యలు దృష్టి సారించాలని నిర్ణయించారు. ఇక దేశంలోని రాజ్యాంగంపై దాడి నిరాటంకంగా కొనసాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

అగ్నిపథ్ పథకాన్ని రద్దు చేయాలి...

అయితే కుల గణన అనేది దేశ ప్రజల డిమాండని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. రైతులకు కనీస మద్దతు ధరకు సంబంధించి చట్టపరమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని ఆ దిశగా కొనసాగిస్తుందన్నారు. మన దేశంలోని యువతలో దేశభక్తి అధికంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో సైనిక దళాల్లో యువత పని చేసేందుకు తీసుకు వచ్చిన అగ్నిపథ్ పథకాన్ని వెంటనే రద్దు చేయాలని ఈ సందర్భంగా మోదీ ప్రభుత్వాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు, అన్ని రాష్ట్రాల పీసీసీ అధ్యక్షులు హాజరయ్యారు. ఈ భేటీలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సైతం హాజరయ్యారు. మరోవైపు ఈ అంశాలను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఎక్స్ వేదికగా పంచుకున్నారు.

## ఆదాని మోడీ బినామీ.. షర్మిల సంచలన వ్యాఖ్యలు

అంశం ఈ సమావేశంలో చర్చకు వచ్చిందన్నారు. సెబీని తన గుప్పెట్లో పెట్టుకొని ఆదానిని కాపాడుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో రాజ్యాంగవ్యతిరేకంగా బీజేపీ వ్యవహరిస్తున్న తీరుపై కాంగ్రెస్ పోరాటం చేస్తుందన్నారు. కులగణనపై గ్రామస్థాయిలో పోరాటాలు చేయబోతోందని తెలిపారు. అవినీతిరహిత పాలన అంటూ బీజేపీ గొప్పలు చెబుతోందని.. కానీ ఆదాని – మోడీల అవినీతిని రాహుల్ గాంధీ ఎప్పుడో ఎండగట్టారన్నారు. ఆదాని మోడీ గ్రూప్, ఆదాని మోడీ బినామీ అంటూ వ్యాఖ్యలు చేశారు. ఆదానిని కాపాడే విషయంలో మోడీ చేస్తున్న ప్రయత్నాలను ఎండగడతాం. క్షేత్రస్థాయి లోకి మోడీ అవినీతిని తీసుకెళ్లేలా కార్యాచరణ ఉండబోతోందని వైఎస్ షర్మిల పేర్కొన్నారు. కాగా.. ఢిల్లీ ఏఐసీసీ కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఎన్నికల సన్నద్ధత, సంస్థాగత విషయాలు, జాతీయ ప్రాముఖ్యత కలిగిన వివిధ అంశాలపై ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు, ఇన్‌ఛార్జ్‌లు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సమావేశం చర్చలు నిర్వహించినట్లు తెలుస్తోంది.

## నాకు అవకాశం ఇవ్వండి.. కాంగ్రెస్ మహిళ నేత విజ్ఞప్తి

గాంధీ, ప్రియాంక గాంధీ, మీరా కుమార్, దీపాదాస్ మున్షీలు ఇలా చెప్పుకుంటూపోతే ఎంతో మంది కాంగ్రెస్ మహిళా నేతలు గొప్ప గొప్ప స్థానాలకు వెళ్లారన్నారు. మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. “నేను పుట్టిన నాటి నుంచి కాంగ్రెస్‌లోనే ఉన్నా, భవిష్యత్‌లోనూ ఉంటా. నా మీద బీఆర్ఎస్ ప్రభుత్వం పెట్టినన్ని కేసులు ఎవరిమీద పెట్టేలేదు. గోషామహల్ లాంటి సీటులో ఓడిపోతానని తెలిసినా, పార్టీ నిర్ణయానికి కట్టుబడి పోటీ చేసా. చాలా మంది నేతలకు పదవులు ఇస్తున్నారు అందులో ఓడిన నేతలు ఉన్నారు. నాకు అవకాశం ఇవ్వాలని రాష్ట్ర పార్టీ నేతలకు విజ్ఞప్తి చేస్తున్నా” అంటూ సునీతరావు అన్నారు.

## సున్నిపెంట జూనియర్ కళాశాల జువాలజీ అధ్యాపకుడు అబుకరికి డాక్టరేట్ ప్రధానం

శ్రీశైలం, ఆగస్టు 13 : శ్రీశైలమండలం సున్నిపెంట జూనియర్ కళాశాల అధ్యాపకునికి డాక్టరేట్ వరించింది స్థానిక గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో పనిచేయుచున్న జంతు శాస్త్ర అధ్యాపకుడు వి అబుబకర్, గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసినది ప్రొఫెసర్ వి వెంకటరత్నమ్మ పర్యవేక్షణలో టాక్సీకాలజీ బయోకెమికల్ యాక్సెప్ట్స్ ఆఫ్ ఫ్రెష్ వాటర్ ఫిష్ నందు పరిశోధనలు చేసినందుకు మరియు పరిశోధక పత్రాలు సమర్పించినందుకు వి అబూబకర్ కు యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రధానం చేసినది.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక





# అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం

**జనగామ తెలంగాణ ముచ్చట్లు :** జనగామడీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి. మీడియా సమావేశంలో ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూగత ప్రభుత్వం వారి సంపాదనలో పడి అభివృద్ధి విషయం మరిచిపోయారు. రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి 10 ఏండ్లలో కూడా చేయలేదు, రైతులకు అన్యాయం చేసింది బిఆర్ఎస్ పార్టీ.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్టుగా అధికారంలోకి రాగానే ప్రాణాలిక ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు 32 వేల కోట్లతో రైతులకి రుణమాఫీ చేశారు. గత 10 ఏండ్లు బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి చేయాకుండ వారి జేబులు నింపుకోవడమే సరిపోయింది. పరిపాలనని గాలికి వదిలేశారు.మన నాయకుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి అవుతుంది, విదేశాల నుండి కూడా పెట్టుబడులతో వస్తున్నారు. 6 గ్యారంటీలు కూడా అమలు చేశాం.- జనగామ పట్టణం లో మొత్తం 10 కోట్ల ఫండ్స్ మంజూరి చేశాం, త్వరలో పనులు ప్రారంభిస్తారు. పట్టణంలో ప్రణాళికబద్ధమైన డ్రైనేజీ వ్యవస్థ కొరకు అధికారులతో సంప్రదించడం జరిగింది. త్రాగు నీరు, సాగు నీరు చేటకోడూర్ రిజర్వర్ నుండి నీటి కొరకు అధికారులను సంప్రదించాం, ప్రజలకు నీరు అందుతుంది. జనగామ పట్టణ ప్రజలకు తారు నీరు అందుతుంది అలాగే ఏడాది లోపు డ్రైనేజీ కూడా చేస్తాం.- నేను జనగామలో ప్రజలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా, మా నాయకుడు రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో జనగామ నియోజకవర్గాని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా.

# మన స్వతంత్ర గాథను ఉత్సవంగా జరుపుకుందాం




**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, యువసంయుక్త ఫౌండేషన్, పెద్దమందడి మండలం, జగత్‌పల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వర్క్‌షాప్‌ను నిర్వహించింది. మన గతాన్ని గౌరవించడం, ప్రస్తుతాన్ని జరుపుకోవడం, భవిష్యత్తును ఆశతో మరియు నిశ్చయంతో ఎదుర్కోవడం ఈ రోజుకు అర్థం. మన భవిష్యత్ నాయకుల్లో సమానత్వం మరియు దేశభక్తిని ప్రోత్సహించడం మా నమ్మకం. ఈ వర్క్‌షాప్‌లో 6 నుండి 8 తరగతి విద్యార్థుల కోసం క్విజ్ పోటీ నిర్వహించబడింది, ఇది భారతదేశ స్వాతంత్ర్య పోరాటం, జాతీయ చిహ్నాలు, ప్రాముఖ్యమైన వ్యక్తులు మరియు చారిత్రాత్మక సంఘటనలపై దృష్టి సారించింది. 9 మరియు 10 తరగతి విద్యార్థులు భారతీయ స్వాతంత్ర్య సమరయోధులపై వ్యాస రచన పోటీలో పాల్గొన్నారు. మేము విద్యార్థులతో స్వాతంత్ర్యానికి ప్రాముఖ్యత, వ్యక్తిత్వ వికాసం మరియు స్వీయరక్షణ పద్ధతులపై చర్చించాము, ఆ తర్వాత క్రాఫ్ట్ తయారీ కార్యాచరణ జరిగింది. ప్రతిభా గల వారందరికీ రెండు స్టడీ టేబుల్స్, రెండు యువసంయుక్త స్కూల్ బ్యాగ్స్, మరియు రెండు జియోమెట్రీ బాక్స్‌లు మరియు స్కెచ్ సెట్లు బహుమతులు ఇవ్వడం జరిగింది. అదనంగా, 90 పరీక్షా కిట్లు, ప్యాడ్‌లు, పౌచ్లు మరియు ఇతర స్టేషనరీ వస్తువులతో కూడిన పరీక్షా కిట్లు మరియు స్వీట్లను అందజేశారు. ఈ వర్క్‌షాప్ యువసంయుక్త అధ్యక్షుడు అవుల అక్షయ్ కుమార్, వివేక్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి , జిహెచ్ఎం మల్లికార్జున్ మరియు యువసంయుక్త స్వచ్ఛంద సేవకులు జిస్నా, సుష్మా, ఇంకా మరెన్నో స్వచ్ఛంద సేవకుల సమక్షంలో విజయవంతంగా జరిగింది.



# అయోధ్య రామ మందిరంలో ఆశ్రిత రెడ్డికి పురస్కారం

**కాజీపేట్ తెలంగాణ ముచ్చట్లు :** ప్రతిష్టాత్మకమైన అయోధ్య లోని రామ మందిరం క్యాంపస్ లో తాళ్ల పద్మావతి ఒలంపియాడ్ పాఠశాల కు చెందిన విద్యార్థిని ఆశ్రిత రెడ్డి శాస్త్రీయ నృత్యాన్ని ప్రదర్శించారు నృత్యాన్ని అద్భుతంగా ప్రదర్శించినందుకు గాను అశ్రీతారెడ్డికి ప్రశంస పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ చైర్మన్ తాళ్ల మల్లేశం ఆశ్రిత రెడ్డి అద్భుతమైన విజయాన్ని సాధించినందుకు ప్రశంసించారు. ఆమె కు శిక్షణ నిచ్చిన పాఠశాల నృత్య ఉపాధ్యాయులు కళ శారదను కూడా అభినందించారు .ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు డాక్టర్ తాళ్ల వంశీ చైతన్య, అఫ్జల్ నిస్స సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో యువకుల వీరంగం

## - ఓ సీఐ కొడుకు నట్టు క్యాబ్ డ్రైవర్ పై దౌర్జన్యం
## - వెంటపడి దాడి చేసిన యువకులు
## - తీవ్ర గాయాలైన బాధితు నీ ఆస్పత్రికి తరలింపు
## - పోలీస్ స్టేషన్ లో బాధితుడు ఫిర్యాదు





**కాజీపేట తెలంగాణ ముచ్చట్లు :** మద్యం మత్తులో ఉన్న యువకులు క్యాబ్ డ్రైవర్ పై దౌర్జన్యం చేసి వీరంగం సృష్టించిన సంఘటన కాజీపేట చౌరస్తాలో మంగళవారం చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పిండి రవి అనే క్యాబ్ డ్రైవర్ హైదరాబాద్ వెళ్లేందుకు కాజీపేట అడ్డాలో కారు ఆపి ప్యాసింజర్ల కొరకు ఎదురు చూస్తున్నాడు. అదే సమయంలో బైక్ పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు పబ్లిక్ ప్లేస్ లో మూత్ర విసర్జన చేస్తుండగా డ్రైవర్ రాజు ఇక్కడ మూత్రం చేయడం వల్ల దుర్వాసన వస్తుందని డ్రైవర్ల అందరూ ఇక్కడనే కూర్చుంటామని ఆ యువకులకు సూచించారు. దీంతో కోపాదిక్తులైన యువకులకు కార్ డ్రైవర్ మధ్య వాగ్వివాదం జరిగింది. క్యాబ్ డ్రైవర్ ను నాన్న బూతులు తిడుతూ దాడి చేశారు. ఆ యువకులు తమ స్నేహితులకు సమాచారం ఇవ్వడంతో మద్యం మత్తులో ఉన్న మరి కొంతమంది సంఘటన స్థలానికి చేరుకున్నారు ఏడుగురు యువకులు ఒక యువతి తో కలిపి ఎనిమిది మంది కలిసి క్యాబ్ డ్రైవర్ రాజును విచక్షణ రహితంగా వెంటపడి తరుముకొంటూ తీవ్రంగా గాయపరిచారు. అక్కడ ఉన్న మరో మూడు కార్ల అద్దాలు పగలగొట్టారు. తీవ్ర గాయాలైన రాజు దెబ్బలకు తట్టుకోలేక పరుగులు తీశారు అక్కడ ఉన్న పలువురు గొడవను ఆపేందుకు ప్రయత్నించగా మద్యం మత్తులో ఉన్న యువకులు జేబులోంచి చిన్నపాటి కత్తిని తీసి ప్రజలను బెదిరించాడని వారు తెలిపారు. అందులో ఒక వ్యక్తి మా నాన్న సీఐ అంటూ మరో వ్యక్తి మా నాన్న కానిస్టేబుల్ అంటూ మమ్మల్ని పోలీసులు ఏమి చేయలేరని అక్కడున్న ప్రజలను బెదిరించారని వారు తెలిపారు సంఘటన స్థలం వద్దనున్న వారిలో ఒకరు 100 డయల్ కాల్ చేయగా పోలీసులు వచ్చి ఆ గొడవ గురించి వివరాలు తెలుసుకొని యువకులను పోలీస్ స్టేషన్కు తరలించారు మత్తులో ఉన్న ఆ యువకులు పోలీస్ స్టేషన్లో డ్యూటీలో ఉన్న పోలీసులతో చాలాసేపు వాగ్వివాదం నికి దిగారు తీవ్ర గాయాల పాలైన క్యాబ్ డ్రైవర్ రాజును చికిత్స నిమిత్తం 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు బాధితుడు ఫిర్యాదు మేరకు 8 మంది పై కాజీపేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మానవత్వం చాటుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

## - తెలంగాణ మలిదశ ఉద్యమ విద్యార్థి నాయకుడు ఉదయ్ కిరణ్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తి జిల్లా చీమనగుంటపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమ విద్యార్థి నాయకులు ఉదయ్ కిరణ్ చారి గత వారం వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. గతంలో ఉదయ్ కిరణ్ చారి బీఆర్ఎస్ వి ఉద్యమ విద్యార్థి నాయకులుగా పనిచేశారు. ఉదయ్ కిరణ్ ఆకస్మికంగా మృతి చెందడంతో వారి కుటుంబానికి మాజీ మంత్రి మానవత్వంతో 25000/-వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం ద్వారా అందజేశారు. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాల వల్ల వారి కుటుంబానికి తీరని లోటు అని, తొందరపాటు నిర్ణయాలు యువత తీసుకోకుండా ఆత్మస్థైర్యంతో సమస్యలను ఎదుర్కోవాలని నిరంజన్ రెడ్డి యువతను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాణిక్యం, అధ్యక్షులు రఘు వర్ధన్ రెడ్డి, సూర్యవంశపు, గిరి,హేమంత ముదిరాజ్, మహేశ్వర్ రెడ్డి, చిట్యాల రాము, గ్రామ నాయకులు రామకృష్ణ, ధర్మశాస్త్రి, హర్షవర్ధన్ రెడ్డి, శంషుద్దీన్, రమేష్ నాయక్, సత్య, విష్ణు, భీముడు, రామచంద్ర పాల్గొన్నారు.



# తిరుమల తిరుపతి శ్రీనివాసుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

## - నియోజకవర్గంలోని ప్రజలు సుఖశాంతులతో మెలగాలి

వనపర్తి నియోజకవర్గ ప్రజలందరూ కలకాలం సుఖశాంతులతో మెలగాలని, ఆయురారోగ్య అష్టఐశ్వర్యాలతో కళకళలాడాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆ తిరుమల తిరుపతి శ్రీనివాసుని వేడుకున్నారు. మంగళవారం ఆయన తన సతీమణి శారదా రెడ్డి కుమారుడు నవనీత్ రెడ్డిలతో కలిసి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నదాతల, అణగారిన వర్గాల ,బీద ప్రజల ,మహిళల, విద్యార్థుల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందాలన్నా లక్ష్యంతోనే ముందుకు సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# డిస్టిక్ లెవెల్ కాంపిటీషన్స్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెడన నియోజకవర్గం ఎమ్మెల్యే కాగిత



పెడనరూరల్ :మండలం నందమూరు గ్రామంలో శ్రీ వాసవి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ శ్రీ వాసవి కాలేజ్ యాజమాన్యం నిర్వహించిన డిస్టిక్ లెవెల్ కాంపిటీషన్స్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెడన నియోజకవర్గం శాసనసభ్యులుకాగిత కృష్ణ ప్రసాద్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న యాజమాన్యానికి సిబ్బందికి నా హృదయపూర్వక నమస్కారములు తెలిపిన కాగిత .ఇక్కడ ఉన్నటువంటి విద్యార్థులకు మరియు ఇంజనీరింగ్ స్టూడెంట్స్కు ఒక లక్ష్యం ఏర్పడుచుకుంటే మన భవిష్యత్తు బాగుంటుందని మీరందరూ గుర్తుంచుకోవాలి.మీరందరూ మంచిగా చదువుకొని ఈ యొక్క కళాశాలకు ఉన్నత పేరు తీసుకొస్తారని భావిస్తున్నాను.ఈ కార్యక్రమంలో నాయకులు, కళాశాల యజమాన్యం మరియు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల అధ్యక్షుడు తిరుపతయ్య ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న వనపర్తి అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్**
**- స్వాతంత్ర్య పోరాటం స్ఫూర్తిని యువతలో నింపడమే తిరంగా ర్యాలీ**



వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: వనపర్తి జిల్లా పెద్దమందడి మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు తిరుపతయ్య ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి వనపర్తి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ విచ్చేసి మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు విద్యార్థి యువకుల్లో అన్ని వర్గాల ప్రజల్లో దేశభక్తి జాతీయ భవాని పెంపొందించేందుకు ఈ ర్యాలీలో ఉపయోగపడుతుందని అన్నారు .అదేవిధంగా ఈనాడు విద్యార్థులు పెడదారి పడుతున్న సందర్భంలో దేశభక్తి వారిలో నింపేందుకు ఈ తిరంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది దేశం స్వతంత్రం సిద్ధించి 76 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వారు అన్నారు నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతుందని వారు అన్నారు మోడీ గారు తీసుకునే ఏ నిర్ణయమైనా దేశ హితం కోసమని వారన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శిలు కొత్తకాపు శివారెడ్డి ,ముప్పూరి చెన్నయ్య , మండల ప్రధాన కార్యదర్శి చిన్న గుంట రాములు మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బాబన్న బిజెపి మండల కార్యదర్శి నరేష్ బిజెపి నాయకులు బాలరాజు యువమోర్చా మండల అధ్యక్షుడు రాజేష్ బిజెపి మండల నాయకుడు రాజశేఖర్ భూత అధ్యక్షులు మహేష్ .రమేష్ గౌడ్ ,కరుణాకర్ రాములు యాదవ్. బాలు శివకుమార్ పాల్గొని మందడి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది.

# కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద రోడ్డు విస్తరణకు అనుమతించండి

- కరోనా కాలంలో నిలిచిన ఐదు రైలు సర్వీసులను పునరుద్ధరించండి
- దక్షిణ మధ్య రైల్వే జీఎంతో భేటీలో కోరిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి
- ఉభయ జిల్లాలకు సంబంధించి పలు అంశాల ప్రస్తావన



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు ఉభయ జిల్లాలకు సంబంధించి పలు రైల్వే సమస్యలను పరిష్కరించాలని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ ను కోరారు. మంగళవారం సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో ఆయనతో భేటీ అయ్యారు. పలు గ్రామాలను అనుసంధానించే రోడ్డు కొత్తగూడెం రైల్వే స్టేషన్ సమీపంలో.. చాలా ఇరుకుగా ఉందని, దీని విస్తరణ అనేక ఏళ్లుగా అపరిష్కృతంగా ఉందని ప్రస్తావించారు. రైల్వే కి సంబంధించిన స్థలాన్ని రోడ్డు విస్తరణకు కేటాయించాలని, ఇందుకోసం కేంద్ర రైల్వే మంత్రిని సంప్రదించి వివరిస్తానని తెలిపారు. ఇంకా..కోవిడ్ ఆపత్కాలంలో నిలిచిపోయిన, ముఖ్యంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల రైల్వే ప్రయాణికుల సౌకర్యార్థం ఆ సర్వీసులను పునరుద్ధరించాలని ఎంపీ కోరారు. మణుగూరు – ఖాజీపేట (వయా భద్రాచలం రోడ్), డోర్నకల్ – భద్రాచలం రోడ్, బెల్గాం – భద్రాచలం రోడ్, ఖాజీపేట – విజయవాడ, విజయవాడ – పెద్దపల్లి రైలు సర్వీసులను తిరిగి ప్రారంభించాలని జీఎంను కోరారు. సికింద్రాబాద్ నుంచి భద్రాచలం రోడ్ రైలును మణుగూరు వరకు పొడిగించాలని జీఎంను కోరారు. ఖమ్మం రైల్వే స్టేషన్ సమీప శ్రీనివాసనగర్ వద్ద అదనపు ట్రాక్ విస్తరణ పనులతో డ్రెయినేజీ వ్యవస్థ దెబ్బతిందని, ఇక్కడ అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మించాలని ఎంపీ రఘురాంరెడ్డి తెలిపారు. కొత్త రైల్వే లైన్ల కోసం ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ఈ సందర్భంగా రైల్వే జీఎం స్పందిస్తూ.. తప్పకుండా ఆయా సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఎంపీకి హామీ ఇచ్చారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని మంత్రి సారథికి వినతి

ఇబ్రహీంపట్నం,తెలంగాణ ముచ్చట్లు : జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమాచార మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథికి ఇబ్రహీంపట్నం పాత్రికేయులు వినతిపత్రం సమర్పించారు. పవిత్ర సంగమం పరిశీలించేందుకు మంగళవారం ఇక్కడికి విచ్చేసిన మంత్రులు పార్థసారథి, ఆనం రామనారాయణ రెడ్డిని పాత్రికేయులు కలిశారు. జర్నలిస్టుల పిల్లలకు 100 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని, అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేసి గృహాలు నిర్మించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సారథి ఇప్పటికే జర్నలిస్టులకు గృహాలు నిర్మించే అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. సీఎం జర్నలిస్టులకు గృహాలు నిర్మించేందుకు సానుకూలంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, ఏపీ ఎంపీఏ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు హాఫీజ్ ఖాద్రీ, పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

# రైతు అభివృద్ధి, సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారా నే సాధ్యపడుతుంది

**-రైతు రుణమాఫీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, , టిపిసిసి కార్యదర్శి రాంరెడ్డి గోపాల రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్**



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :రైతుల అభివృద్ధి, సంక్షేమంకొరకు కాంగ్రెస్ పార్టీమాత్రమే కృషి చేస్తుందని,గత ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ ఖజానా ఖాళీ అవడమే కాకుండా తెలంగాణ ప్రజలపై 7 లక్షల కోట్ల రూపాయల రుణ భారం మోపినప్పటికీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట కు కట్టుబడిరైతు రుణమాఫీ కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని, రైతు రుణమాఫీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, టిపిసిసి కార్యదర్శి రాం రెడ్డి గోపాల్ రెడ్డి, సెంట్రల్ బ్యాంక్ సీఈవో అబీద్ ఉ ర్ రెహమాన్అన్నారు. మంగళవారం నాడు కామేపల్లి మండలంలోని తాళ్ల గూడెం బ్రాంచ్ మేనేజర్ మేళ రామస్వామి అధ్యక్షతన జరిగిన రైతు రుణమాఫీ కార్యక్రమంలో గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం, ఈనాడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రమే రైతు రుణమాఫీ చేపట్టిందని, రైతుకు గిట్టుబాటు ధర కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని, రైతుకు 2004 నుండి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఇప్పటికీ అమలు అవుతున్నాయని, ఒకప్పుడు వ్యవసాయం చేయలేక రైతులు భూములమ్ముకుని వలస వెళ్లే పరిస్థితి ఏర్పడిందని, మన్మోహన్ సింగ్ నేతృత్వంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం రావడం వలన రైతులను అభివృద్ధి ప్రదాతలుగా మారిపోయారని, కోరం కనకయ్య పేర్కొన్నారు. మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ జిల్లా డిసిసిబి పరిధిలో 57,129 మంది రైతులకు దాదాపు 29 కోట్ల రూపాయలు రుణమాఫీ జరిగిందని, కామేపల్లి బ్రాంచ్ కు 913 మంది రైతులకు రెండు కోట్ల 40 లక్షల రూపాయలు రుణమాఫీ జరిగిందని వివరించారు, ఇంకా రుణమాఫీ రాని రైతులు అధికారులకు సరైన పత్రాలు చూపించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇటీవల డిసిసిబి డైరెక్టర్లు జిల్లాకు చెందిన మన రాష్ట్రమంత్రివర్యులు ను కలిసి ఏజెన్సీ ఏరియాలోకూడా వైయస్సార్ ప్రభుత్వం ఇచ్చినపట్టాలు పహానిలా ఆధారంగా రైతు రుణమాఫీ చేపట్టాలని వినతి పత్రం సమర్పించడం జరిగిందని, రాజకీయాలకతీతంగా జరిగే ఇలాంటి కార్యక్రమాలకు ప్రోటోకాల్ పాటించాలని ఉద్యోగులకు మల్లిబాబు యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగింజల నర్సిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, ఎస్.కె ఫతే మహమ్మద్ సీఐ తిరుపతిరెడ్డి కామేపల్లి ఎస్సై సాయి,జిల్లా సిపిఐ నాయకులు పుచ్చకాయల వెంకటేశ్వర్లు, ఏ ఓ తారా దేవి, సొసైటీ సీఈఓ ముత్తయ్య, మాజీ ఎంపీటీసీ లు రా%శీ% రెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య గ్రబు నాయక్ , కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు సొసైటీ డైరెక్టర్ బట్టు రమేష్, బానోత్ నరసింహ నాయక్, శీలం పుల్లయ్య, చల్ల మల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు యువజన కాంగ్రెస్ నాయకుడు దేవళ్ల రామకృష్ణ, మరియు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, డైరెక్టర్లు, రైతులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టర్, వైరా పట్టణంలో సీఎం సభాస్థలిలో చేపడుతున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సభ వేదిక, వాహనాల పార్కింగ్, హెలీప్యాడ్, బ్యారికెటింగ్ ఏర్పాట్ల పట్ల అన్ని జాగ్రత్తలు చేపట్టాలన్నారు. పర్యటనలో ఎక్కడా సమస్యలు తలెత్తకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అధికారులు, వారికి కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. పార్కింగ్ స్థలాలు, ప్రవేశం మార్గం, నిష్క్రమణ మార్గాల్లో ఏలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. డయాస్ పై ప్రోటోకాల్ లో తప్పిదాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, డిఆర్డీవో సన్యాసయ్య, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

# పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో చేపట్టనున్న ఏర్పాట్ల గురించి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం పెరేడ్ గ్రౌండ్ సందర్శించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందిగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు భద్రత, బందోబస్తు, పోలీసుల కవాతు రిహార్సల్స్ తదితర ఆంశలపై అధికారులతో చర్చించారు. జెండా ఆవిష్కరణ,ముఖ్య అతిథి ప్రసంగం, స్వాతంత్ర్య సమరయోధుల సన్మానం, ఆనంతరం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు అందించే ప్రసంసాపత్రాల ప్రదానం లను అధికారులు పర్యవేక్షణ చేయాలని, ఎక్కడా ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కలగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. పారిశుద్ధ్యం, వేడుకలకు వచ్చే ప్రజలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించే పిల్లలకు త్రాగునీరు, తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. ముందస్తుగా రిహార్సల్స్ చేసుకుంటే సమస్యలు రావని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ. నరేష్ కుమార్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, ఏసీపీ సి. సుశీల్ సింగ్, ఆర్ఎంఓ రాజశేఖర్ అర్బన్ తాసిల్దార్ సిహెచ్. స్వామి,ఆర్ఐ కామరాజు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారీలో భాగంగా ఇంటింటా ఓటర్ల సర్వే



బాపట్లబ్యూరో, తెలంగాణ ముచ్చట్లు : సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారీలో భాగంగా ఇంటింటా ఓటర్ల సర్వే నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రధాన కార్యదర్శి వివేక్ యాదవ్ తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈఆర్ఓలతో మంగళవారం ఆయన అమరావతి నుంచి వీక్షణ సమావేశం నిర్వహించారు. సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా రూపొందించడానికి ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు ఇంటింటా ఓటర్ల సర్వే ప్రక్రియ జరుగుతుందని ఎన్నికల ప్రధాన కార్యదర్శి చెప్పారు. అక్టోబర్ 19వ తేదీ నుంచి 28వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన జరుగుతుందన్నారు. అక్టోబర్ 29వ తేదీన సంక్షిప్త ముసాయిదా ఓటర్ల జాబితా రూపొందించాలన్నారు. సెప్టెంబర్ 29 నుంచి నవంబర్ 28వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరిస్తామన్నారు. తదుపరి ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. డిసెంబర్ 24వ తేదీలోగా అభ్యంతరాలపై వచ్చిన దరఖాస్తుల పరిశీలన, పరిష్కార కార్యక్రమం చేపట్టాలన్నారు. 2025 జనవరి ఒకటో తేదీలోగా నిబంధనల మేరకు జాబితా సిద్ధమయ్యిందో లేదో పరిశీలించాలన్నారు. 2025 జనవరి ఆరో తేదీన సంక్షిప్త సవరణ ఓటర్ల తుది జాబితా ప్రచురించాలని ఆయన తెలిపారు. ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాలు పక్కాగా అమలు చేయాలన్నారు. వీక్షణ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జేసీ బి సుబ్బారావు, జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఈఆర్ఓ లు, తదితరులు పాల్గొన్నారు. సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారీలో భాగంగా ఇంటింటా ఓటర్ల సర్వే నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రధాన కార్యదర్శి వివేక్ యాదవ్ తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈఆర్ఓలతో మంగళవారం ఆయన అమరావతి నుంచి వీక్షణ సమావేశం నిర్వహించారు. సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా రూపొందించడానికి ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు ఇంటింటా ఓటర్ల సర్వే ప్రక్రియ జరుగుతుందని ఎన్నికల ప్రధాన కార్యదర్శి చెప్పారు. అక్టోబర్ 19వ తేదీ నుంచి 28వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన జరుగుతుందన్నారు. అక్టోబర్ 29వ తేదీన సంక్షిప్త ముసాయిదా ఓటర్ల జాబితా రూపొందించాలన్నారు. సెప్టెంబర్ 29 నుంచి నవంబర్ 28వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరిస్తామన్నారు. తదుపరి ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. డిసెంబర్ 24వ తేదీలోగా అభ్యంతరాలపై వచ్చిన దరఖాస్తుల పరిశీలన, పరిష్కార కార్యక్రమం చేపట్టాలన్నారు. 2025 జనవరి ఒకటో తేదీలోగా నిబంధనల మేరకు జాబితా సిద్ధమయ్యిందో లేదో పరిశీలించాలన్నారు. 2025 జనవరి ఆరో తేదీన సంక్షిప్త సవరణ ఓటర్ల తుది జాబితా ప్రచురించాలని ఆయన తెలిపారు. ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాలు పక్కాగా అమలు చేయాలన్నారు. వీక్షణ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జేసీ బి సుబ్బారావు, జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఈఆర్ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో పార్టిషన్ హారర్స్ రేమెంబ్రన్స్ డే ఫోటో ఎగ్జిబిషన్ అలిపిరి వద్ద ప్రారంభం




తిరుపతి, తెలంగాణ ముచ్చట్లు : నేటి మంగళ వారం యూనియన్ బ్యాంక్ వారి ఆధ్వర్యం లో పార్టిషన్ హారర్స్ రేమెంబ్రన్స్ డే ఫోటో ఎగ్జిబిషన్ ను యూనియన్ బ్యాంక్ తిరుపతి రీజనల్ హెడ్ జి రాంప్రసాద్ అలిపిరి వద్ద నున్న యూనియన్ బ్యాంక్ ఎటిఎం పక్కన ప్రారంభించారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ మాట్లాడుతూ నేడు విభజన భయాందోళన సంస్మరణ దినం (పార్టిషన్ హారర్స్ రేమెంబ్రన్స్ డే) పురస్కరించుకొని ఎగ్జిబిషన్ ప్రారంభించామని, మూడు రోజులు పాటు ఆగస్టు 13వ తేది నుండి 15 వ తేది వరకు ఎగ్జిబిషన్ తిలకించడానికి సందర్శకులు రావచ్చని, నేడు స్థానిక బ్యాంకు బ్రాంచ్ మేనేజర్లు కార్యక్రమాన్ని సందర్శించారని, ప్రజలు, విద్యార్థులు సందర్శించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం విశ్వనాథ రెడ్డి ,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సున్నిపెంట జూనియర్ కళాశాల జువాలజీ అధ్యాపకుడు అబుకరికి డాక్టరేట్ ప్రధానం

శ్రీశైలం,తెలంగాణ ముచ్చట్లు : శ్రీశైలమండలం సున్నిపెంట జూనియర్ కళాశాల అధ్యాపకునికి డాక్టరేట్ వరించింది స్థానిక గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో పనిచేయుచున్న జంతు శాస్త్ర అధ్యాపకుడు వి అబుబకర్, గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసినది ప్రొఫెసర్ వి వెంకటరత్నమ్మ పర్యవేక్షణలో టాక్సీకాలజీబయోకెమికల్ యాక్సెప్ట్ ఆఫ్ ఫ్రెష్ వాటర్ ఫిష్ నందు పరిశోధనలు చేసినందుకు మరియు పరిశోధక పత్రాలు సమర్పించినందుకు వి అబూబకర్ కు యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రధానం చేసినది కళాశాల ప్రిన్సిపాల్అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# పవిత్ర సంగమానికి పూర్వ వైభవం

- కృష్ణా, గోదావరి పవిత్ర సంగమం వద్ద నవ హారతుల పునరుద్ధరణ
- దసరా ఉత్సవాల నాటికి పవిత్ర సంగమం వద్ద నవ హారతులు సిద్ధం
- ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా పవిత్ర సంగమం ప్రాంతంను తీర్చిదిద్దుతాం.
- 50 ఎకరాల భూమి సేకరించి ఆలయ నిర్మాణం చేస్తాం.
- నదికి ఆవల ఉన్న లంక భూములను కూడా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం.
- రాష్టాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతాం.
- రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పొంగూరు నారాయణ, కొలుసు పార్థసారథి





విజయవాడ,తెలంగాణ ముచ్చట్లు : కృష్ణా, గోదావరి పవిత్ర సంగమం వద్ద నవ హారతులను పునరుద్ధరిస్తామని దేవాదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. ఫెర్రీ ఘాట్ సమీపంలోని పవిత్ర సంగమం ప్రాంతంలో నవహారతులను పునరుద్ధరించాలన్న సీఎం ఆదేశాలతో మంత్రుల బృందం మంగళ వారం పవిత్ర సంగంను పరిశీలించి, అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ నవహారతులను 30 నుండి 45 రోజుల లక్ష్యంగా నిర్ణయించుకుని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే వివిధ శాఖల అధికారులతో మాట్లాడటం జరిగిందన్నారు. గత ప్రభుత్వం పవిత్ర సంగమం ప్రాంత విశిష్టతను చెడగొట్టిందన్నారు. నిత్యం ఇక్కడ కృష్ణమ్మకు ఇచ్చే జలహారతులను కూడా నిలిపివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2019 ముందు వరకు హారతులు కొనసాగాయని, నిత్యం వేలాదిమంది హారతి కార్యక్రమానికి హాజరయ్యేవారని గుర్తుచేశారు. పవిత్ర సంగమం ప్రాంతాన్ని ఆధ్యాత్మిక కేందంగా తీర్చిదిద్దడానికి ఈ ప్రాంతంలో 50 ఎకరాలు సేకరించి ఒక దేవాలయాన్ని నిర్మిస్తామని తెలిపారు. అలాగే పర్యాటకానికి పెద్ద పీట వేస్తూ అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నదికి ఆవల వైపు ఉన్న లంక భూములను కూడా సేకరించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. అలాగే ప్రకాశం బ్యారేజీ నుండి పవిత్ర సంగమం వరకు బోట్ షికార్, స్పీడ్ బోట్ వంటి ఏర్పాట్లు చేయలని సంకల్పించామన్నారు. వైదిక కమిటీ సభ్యులతో చర్చించి ఏ ఆలయం కట్టాలనే దానిపై ఒక నిర్ణయానికి వస్తామన్నారు. పవిత్ర సంగమం ఎప్పుడూ భక్తులతో, పర్యాటకులతో కిటకిటలాడేలా ఏర్పాట్లు ఉంటాయన్నారు. హరతుల నిర్వహణకు నెలకు రూ. 11 లక్షల వరకు ఖర్చు అవుతుందని దాతల సహకారం కూడా తీసుకుంటామన్నారు. మరోసారి కమిటీ సభ్యులు సమావేశమై పక్కా ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. పవిత్ర సంగమం ప్రాంతం ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి అన్ని శాఖల సహకారం తీసుకుంటున్నామని, ప్రధానంగా సీఆర్డఏ నుండి నిధులు కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్,అర్బన్ డెవలప్ మెంట్ శాఖామాత్యులు పొంగూరు నారాయణ తెలిపారు. ఇతర శాఖలు వారి బడ్జెట్ ప్రకారం నిధులు కేటాయించి ఈ ప్రాంతాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దటంతో పాటు భక్తులకు, పర్యాటకులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని పెర్కొన్నారు. కృష్ణమ్మకు ఇచ్చే నవహారతులతో మన రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుందని ఆకాంక్షించారు. 2019కి ముందు నిత్యం నవ హారతుల కార్యక్రమం జరిపామని, గత ఐదేళ్ల పాలనలో ఈ కార్యక్రమం నిలిపివేసారని, సీఎం చంద్రబాబు ఆదేశాలతో పునరుద్ధరణకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంతంలో శానిటేషన్, భక్తుల భద్రత వంటి అంశాలను ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు. పవిత్ర సంగమం ప్రాంతంను రాష్ట్రంలోనే ఐకానిక్ ప్రాంతంగా మార్చుడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖామాత్యులు కొలుసు పార్థసారథి అన్నారు. నిత్య హారతులతోపాటు, ఒక ఆలయ నిర్మాణం చేస్తే ఈ ప్రాంతం ఆధ్యాత్మికంగా భాసిల్లుతుందన్నారు. అలాగే పర్యాటకుల కోసం వారిలో ఆహ్లాదాన్ని నింపి విహార యాత్రగా మార్చే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. దీంతో అటు పర్యాటకంగా, ఇటు ఆధ్యాత్మికంగా పవిత్ర సంగమం నిలుస్తుందని తెలిపారు. లంక భూములను కూడా అందుబాటులోకి తీసుకువస్తే ఈ ప్రాంతానికి మరింత శోభ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఈ ప్రాంత అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందన్నారు. భక్తులకు, పర్యాటకులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. కృష్ణానదికి వరదలు వచ్చిన సమయంలో సైతం భక్తులకు ఇబ్బంది కలగకుండ అవసరమైనంత ప్లాట్ ఫాం ఎత్తు పెంచాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారని మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. ముందుగా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఆలయ అధికారులు, ఇరిగేషన్, సీఆర్డీఏ, ఆర్ అండ్ బి, ట్రాన్స్ కో, పోలీస్ తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రాధమికంగా అంచనా వేసిన పనులకు రూ. 88లక్షలకు పైగా నిధులు అవసరమని దీంతో పవిత్ర సంగమం వద్ద భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేయవచ్చని అధికారులు మంత్రుల బృందానికి నివేదించారు. మంత్రుల బృందం హైవే నుండి ఘాట్ వరకు ఉన్న రహదారికి పూర్తి స్థాయిలో మరమత్తులు అవసరమని, అక్కడి నుండే లైటింగ్ కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రులు సూచించారు.

నిధుల సమస్య లేకుండా చూస్తామని పనుల్లో నాణ్యతకు పెద్దపీట వేయాలని ఆదేశించారు. నవ హారతుల సమయంలో భక్తుల్లో ఆధ్యాత్మిక భావం పెంపొందేలా వాఖ్యాత, భక్తి గీతాలు ఏర్పాటు చేయడం, విద్యుద్దీపాలంకరణలు చేయడం, పోలీసుల పర్యవేక్షణలో పటిష్ట బందోబస్తు ఉండేలా చూడాలని మంత్రుల బృందం ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, జాయింట్ కలెక్టర్ నిధి మీనా, తిరువూరు ఆర్ డి ఓ మాధవి, దేవాదాయ శాఖ రీజనల్ జాయింట్ కమీషనర్ చంద్రశేఖర్ ఆజాద్ , శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంల ఈవో కెఎస్. రమారావు, ఇరిగేషన్ %జుజు% కృష్ణారావు, దేవస్థానం %జుజు% లు ఎల్. రమ, కోటేశ్వరరావు, కొండపల్లి మునిసిపల్ కమిషనర్ బి. రమ్యకీర్తన, డిసిపి వెస్ట్ హరికృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీశైలం బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం



శ్రీశైలం, తెలంగాణ ముచ్చట్లు : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈరోజు సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్ర స్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి. బయలువీరభద్ర స్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ప్రారంభంలో ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్చాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామిఅని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట ముకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపులో కుడివైపున దక్షుడు, ఎడమవైపున భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలిగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడు పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయబాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

# చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు కు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు

**- బాగా కష్టపడి పనిచేసే మంచి వ్యక్తిత్వం కలిగిన వారు జెసి...**

**- ప్రభుత్వ పథకాల అమలు లో తనదైన ముద్ర వేశారు : జిల్లా కలెక్టర్**

**- చిత్తూరు జిల్లాలో విధులు నిర్వర్తించడం చాలా ఆనందంగా ఉంది**

**- జిల్లాలో కార్యక్రమాల విజయ వంతం లో అధికారులందరూ కలసి కట్టు గా పని చేసారు..**

**- ఉన్నతాధికారులు ఇచ్చిన విధులను భారంగా కాకుండా బాధ్యతగా,అవకాశంగా భావించాలి**

**- జిల్లా జాయింట్ కలెక్టర్**








**చిత్తూరు, తెలంగాణ ముచ్చట్లు :** తన విధి నిర్వహణ చురుకు గా ఉంటూ ఉత్తమమైన ప్రతిభ ను జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు కనపరిచే వారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అభినందించారు.. మంగళ వారం జిల్లా సచివాలయం లోని సమా వేశపు మందిరం లో జిల్లా జాయింట్ కలెక్టర్ గా పనిచేసి బదిలీ పై గుంటూరు మున్సిపల్ కమిషనర్ గా వెళుతున్న పి.శ్రీనివాసులు గారికి జిల్లా యంత్రాంగం తరపున ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లా డుతూ.. జిల్లా జాయింట్ కలెక్టర్ వారు తన విధి నిర్వహణలో చురుకుగా ఉంటూ ఉత్తమమైన ప్రతిభ ను కనపరిచారని,జిల్లా కలెక్టర్ గా తాను బాధ్యత చేపట్టి 45 రోజులు అయ్యిందని,ఈ సమయం లో విధి నిర్వహణలో తనకు ఎంతోసహకరిం చార న్నారు.ఎంతో ప్రతిష్టాత్మకమైన ఎన్నికల నిర్వహణలో బాధ్యతగా వ్యవహరిం చారన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలు,ఇతర ప్రభుత్వ పథకాల అమలులో తనదైన ముద్ర వేశారన్నారు.విధి నిర్వహణ లో జిల్లాలోని అధికారులతో సమన్వయం చేసుకుంటూ కింది స్థాయి అధికారులకు సలహాలు, సూచనలు అందించి ప్రభుత్వ కార్యక్రమాలను, పథకాలను విజయవంతం చేయడంలో సహకరించారన్నారు. గుంటూరు మున్సిపల్ కమిషనర్ గా బదిలీ పై వెళు తున్న చిత్తూరు జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు మాట్లాడుతూ... రాయలసీమ జిల్లా అయిన చిత్తూరు జిల్లా లో విధులు నిర్వర్తించడం చాలా ఆనందంగా ఉందని, జిల్లా లో కార్యక్రమాలను విజయవంతం చేయడం లో అధికారులందరూ కలసి కట్టుగా పని చేసేవారన్నారు. జిల్లా అధికారులు,ఆర్ డి ఓ లు,మండల స్థాయి అధికారుల సమన్వయం తో సాధారణ ఎన్నికలు,భూ సమస్యల పరిష్కారం, ఓటర్ జాబితా తయారీ, తదితర కార్యక్రమాలను సమర్థ వంతంగా నిర్వహించ గలిగానన్నారు.గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయు వరకు గల సిబ్బందితోసంయమనం తో ఉంటే ఉత్తమమైన ఫలితాలు వస్తాయని గ్రహించానన్నారు.ఉన్నతాధికారులు ఇచ్చిన విధులను భారంగా కాకుండా బాధ్యతగా,అవకాశంగా భావించాలన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ మాట్లాడుతూ...జిల్లా జాయింట్ కలెక్టర్ వారు సాధారణ ఎన్నికల నిర్వహణ లో అందరి ఆర్ ఓ లకు మార్గదర్శకంగా ఉంటూ అంకితభావం తో చిరునవ్వు తో అధికారుల సందేహాలను ఓపిక తో నివృత్తి చేసేవారని తెలిపారు. డి ఆర్ ఓ బి.పుల్లయ్య మాట్లాడుతూ..సాధారణ ఎన్నికల సమయంలో జెసి గారు చిత్తూరు ఆర్ ఓ గా పనిచేస్తూ..మిగిలిన ఆర్ ఓ లకు దిశా నిర్దేశం చూస్తూ మంచి మార్గ దర్శకులుగా పని చేశారని, రెవిన్యూ సమస్యల పరిష్కార ము పై ప్రత్యేక శ్రద్ధ తో పని చేశారు.. అధికారులను సమన్వయం చేసుకొని ప్రభుత్వ కార్య క్రమాలను విజయవంతం చేయడంలో అందరికీ మార్గదర్శకులు అన్నారు. డ్వామా పిడి ఎన్.రాజ శేఖర్ మాట్లాడుతూ జిల్లాలో 2024 సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల సిబ్బంది కి ట్రైనింగ్, కమ్యూనికేషన్ ప్లాన్ అంశాలను సమర్థ వంతంగానిర్వహించారన్నారు. నాయకత్వ లక్షణాలతో, లోతైన పరిజ్ఞానంతోప్రభుత్వ పథకాల అమలులో జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేసేవారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే వారన్నారు. ఈ సమావేశం లో ఆర్ డి ఓ లు,జిల్లా అధికారులు మాట్లాడుతూ..జెసి గారు నిబద్ధత తో ఓపిక గా అధికారులకు తగు సూచనలు ఇస్తూ వారితో సమన్వయం చేసుకొని పనులను విజయ వంతం గా పూర్తి చేయించే వారని, ఎన్నికల సమయంలో ప్రశాంత వాతావరణంలో ఎటువంటి సమస్య లేకుండా విజయవంతం చేయడం లో వీరిప్రత్యేకతకనపడుతుందని,వీరి పనితీరు అందరికీ మార్గదర్శకం అని బదిలీ పై వెళుతున్న గుంటూరు మున్సిపల్ కమిషనర్ గా,మరెన్నోఉన్నత పదవులు పొందాలని,ఆ వెంకటేశ్వర స్వామి వారిఆశీస్సులు ఎల్ల వేళలా ఉండాలని తెలిపారు.

# విజయవంతంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల రిహార్సల్స్

**- ఫుల్ డ్రెస్ సన్నద్ధతను పరిశీలించిన రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు**







**ఎన్‌టీఆర్ జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :** విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈనెల 15న రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరగనున్న నేపథ్యంలో ఉన్నతాధికారుల సమక్షంలో మంగళవారం నిర్వహించిన ఫుల్ డ్రెస్ రిహార్సల్స్ విజయవంతమయ్యాయి. రాష్ట్ర డీజీపీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు, ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ (పొలిటికల్) ఎస్.సురేష్ కుమార్.. ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన, ఏపీఎస్పీ డీఐజీ బి.రాజకుమారి, ఎన్‌టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర, విజయవాడ ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్ తదితరులతో కలిసి రిహార్సల్స్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. త్రివర్ణ శోభిత వేడుకలకు సంబంధించి అడిషనల్ డీజీపీ (ఎఫ్‌ఏసీ), ఏపీఎస్పీ బెటాలియన్స్, ఐజీపీ (శాంతిభద్రతలు) సీహెచ్ శ్రీకాంత్ నోడల్ అధికారిగా, ఎన్‌టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖర బాబు పోలీస్ సమన్వయ అధికారిగా, ప్రోటోకాల్ డైరెక్టర్ ఎం.బాలసుబ్రమణ్యం రాష్ట్ర సమన్వయ అధికారిగా వ్యవహరిస్తారు. ఏఎస్ఆర్ జిల్లా అడిషనల్ ఎస్పీ కె.ధీరజ్ పరేడ్ కమాండర్‌గా, ఏపీఎస్పీ 14వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ పీవీ హనుమంతు పరేడ్ సెకండ్-ఇన్-కమాండ్‌గా, పరేడ్ అడ్జుటెంట్‌గా ఏపీఎస్పీ 3వ బెటాలియన్ ఆర్ఐ టి.ప్రభాకర్‌రావు వ్యవహరించనున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కవాతులో తెలంగాణ స్టేట్ పోలీస్, ఏపీఎస్పీ రెండో బెటాలియన్ (కర్నూలు), ఏపీఎస్పీ మూడో బెటాలియన్ (కాకినాడ), ఏపీఎస్పీ 11వ బెటాలియన్ (కడప), ఏపీఎస్పీ 16వ బెటాలియన్ (విశాఖపట్నం), ఎన్‌సీసీ బాలురు, ఎన్‌సీసీ బాలికలు, ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్, ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఏపీ రెడ్‌క్రాస్ సొసైటీ, ఏపీ సైనికల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ బృందాలు పాల్గొననున్నాయి. బ్రాస్‌బ్యాండ్స్ విభాగంలో కర్నూలు, కాకినాడ, విజయనగరం, మంగళగిరి, వెంకటగిరి, కడప, అనంతపురం, విశాఖపట్నం ఏపీఎస్పీ బెటాలియన్లతో పాటు మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్స్ పైప్‌బ్యాండ్, ఎస్ఏఆర్ సీపీఎల్ హైదరాబాద్ యూనిట్ బ్రాస్, పైప్ బ్యాండ్స్ బృందాలు పాల్గొననున్నాయి. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గౌరవ రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, న్యాయమూర్తులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్, రాష్ట్ర, జిల్లాస్థాయి అధికారులు తదితరులు హాజరుకానున్నారు.

# తిరుపతి పట్టణంలో అంగరంగ వైభవంగా “హర్ ఘర్ తిరంగా” ర్యాలీ

**- స్థానిక మహతి ఆడిటోరియం నుండి ఎస్వీ యూనివర్సిటీ స్టేడియం వరకు అట్టహాసంగా సాగిన ర్యాలీ**

**- భారీ మువ్వన్నెల జెండాను ప్రదర్శించిన విద్యార్థులు.. అభినందించిన జిల్లా ఎస్పీ**





**తిరుపతి, తెలంగాణ ముచ్చట్లు :** ప్రతి ఇంటిపై మువ్వన్నెల జాతీయ జెండా ఎగురవేసి యువతలో జాతీయ భావం, దేశభక్తి, సమైక్యత, సౌభ్రాతృత్వం పెంపొందింప చేయడమే లక్ష్యం. స్వాతంత్ర్య సమరయోధుల యొక్క ప్రాణ త్యాగాలను సఫలీకృతం చేసి భారతజాతిని ప్రపంచంలో శక్తివంతంగా నిలపడమే మనందరి కర్తవ్యం అని ప్రజలకు పిలుపు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపిఎస్. భారత గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచనలు మేరకు తిరుపతి పట్టణంలో అంగరంగ వైభవంగా “హర్ ఘర్ తిరంగా” ర్యాలీ కనుల పండుగగా జిల్లా ఎస్పీ, నగరపాలక సంస్థ కమిషనర్ వారి నేతృత్వంలో మహతి ఆడిటోరియం నుండి తారకరామా స్టేడియం వరకు జరిగింది. భారీ ఎత్తున ప్రజలు, పాఠశాల, కళాశాల విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావడంతో కోలాహలంగా పెద్ద స్థాయిలో ర్యాలీ జరిగింది. విద్యార్థులు భారీ మువ్వవెన్నెల జెండాను ర్యాలీలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపిఎస్., మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో లేని యువత మన దేశంలో ఉందని ప్రతి ఒక్క యువత దేశభక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో లక్ష్యాలను ఏర్పరచుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. 78వ స్వాతంత్ర్య దినోత్స వాన్ని పురస్కరించుకుని “హర్ ఘర్ తిరంగా” అంటే ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురవేసి, ప్రజలందరూ దేశభక్తి, జాతీయ భావం, సమైక్యత, సౌభ్రాతృత్వం పెంపొందింపజేసుకుని నూతన ఉత్సాహంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల యొక్క ప్రాణ త్యాగాలను సఫలీకృతం చేసుకుని భారత జాతిని ప్రపంచంలో శక్తివంతంగా నిలపడమే మనందరి కర్తవ్యం అని యువతకు, విద్యార్థులకు పిలుపునిచ్చారు. భవితరాల్లో దేశభక్తి, జాతీయవాదం పెంపొందించడానికే ఈ“హర్‌ఘర్‌తిరంగా” కార్యక్రమ మును ప్రతిష్టాత్మకంగానిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ నారపురెడ్డి మౌర్య ఐఏఎస్., శాంతి భద్రతల అదనపు ఎస్పీ కులశేఖర్, ప్రజలు, ఎన్సిసి క్యాడేట్స్, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# గృహ నిర్మాణాలలో లక్ష్యాలు చేరుకోవడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి




బాపట్ల, తెలంగాణ ముచ్చట్లు : గృహ నిర్మాణాలలో లక్ష్యాలు చేరుకోవడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. గృహ నిర్మాణాలలో వంద రోజుల ప్రణాళికపై జిల్లా, మండల స్థాయి అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమీక్ష నిర్వహించారు. పక్కా గృహ నిర్మాణాలు వేగంగా జరిగేలా లబ్ధిదారులలో చైతన్యం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. నిర్మాణాలకు అవసరమైన వనరులు సమకూర్చుకోవాలన్నారు. సిమెంటు, ఇనుము, ఇసుక వంటి సామాగ్రి అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. బాపట్ల జిల్లాలో 50వేల 415 గృహాలు మంజూరు కాగా ఇప్పటివరకు 16,348 గృహాల నిర్మాణం పూర్తయిందన్నారు. వంద రోజులలో 1,742 గృహాలను నిర్మించాలని లక్ష్యంతో అధికారులు పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. రానున్న సంవత్సరం జూన్ లోగా 22,001 గృహాల నిర్మాణాలను పూర్తి చేయాలని ఆయన సూచించారు. అలాగే 6000 గృహాలు ఒక దశ నుంచి మరొక దశలోకి వెళ్లేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా లబ్ధిదారులు తమ గృహాలు నిర్మించుకునేలా చైతన్య పర్చాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం నుంచి రుణాలు మంజూరైనప్పటికీ గృహ నిర్మాణాలు మొదలు గాకపోవడంపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. గృహాలు నిర్మించుకునే వారికి ఇసుక అవసరమైతే కూపన్స్ ఇవ్వాలని ఆయన చెప్పారు. తద్వారా ఇసుక సమస్య లేకుండా చూడాలన్నారు. మండల, గ్రామ, సచివాలయాల స్థాయిలో సూక్ష్మ ప్రణాళికలు రూపొందించు కోవాలన్నారు. నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆయన ఆదేశించారు. లబ్ధిదారుల్లో స్ఫూర్తి నింపాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, గృహ నిర్మాణశాఖ పిడి జె.ప్రసాద్, నియోజకవర్గ, మండల స్థాయి ప్రత్యేక అధికారులు, ఇంజినీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహణ

**- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాల నిర్వహణ - ప్రతి ఇంటి పై త్రివర్ణ పతాకం రెపరెప లాడాలి - పాఠశాల, కళాశాల స్థాయిలో కార్యక్రమాల నిర్వహణ - దేశ సమగ్రత, సమైక్యత, జాతీయవాదం తదితర అంశాలపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలి - క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా చర్యలు : జిల్లా కలెక్టర్**






చిత్తూరు, ఆగస్టు 13: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈ నెల 09 నుండి 15 వరకు హర ఘర్ తీరంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం చిత్తూరు పట్టణం లోని గాంధీ సర్కిల్ నుండి విద్యార్థులు, క్రీడాకారులతో ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈ నెల 09 నుండి 15 వరకు హర ఘర్ తీరంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ ర్యాలీ చిత్తూరు గాంధీ సర్కిల్ నుండి దర్గా సర్కిల్, ఎం ఎస్ ఆర్ సర్కిల్ మీదుగా పి సి ఆర్ కాలేజీ వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి పై త్రివర్ణ పతాకం రెపరెప లాడాలని, విద్యార్థులలో దేశ సమగ్రత, సమైక్యతను కాపాడే లక్షణాలను, జాతీయవాదం పెంపొందించేలా, క్రీడాకారులను ప్రోత్సహించేలా కార్యక్రమ నిర్వహణ ఉంటుందన్నారు. ఈ నెల 14న పాఠశాలలు, కళాశాలలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందని, 15న రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిచే చిత్తూరులో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని, దీని సంబంధించి జిల్లా యంత్రాంగం తరపున అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఈ ర్యాలీలో జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ బాలాజీ ,జిల్లా యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్ ఇతర సంబంధిత అధికారులు విద్యార్థిని విద్యార్థులలో స్పోర్ట్స్ మెన్ లు పాల్గొన్నారు.

# డిస్టిక్ లెవెల్ కాంపిటీషన్స్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెడన నియోజకవర్గం ఎమ్మెల్యే కాగిత

పెడన, తెలంగాణ ముచ్చట్లు ఆగస్టు 13 : రూరల్ మండలం నందమూరు గ్రామంలో శ్రీ వాసవి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ శ్రీ వాసవి కాలేజ్ యాజమాన్యం నిర్వహించిన డిస్టిక్ లెవెల్ కాంపిటీషన్స్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెడన నియోజకవర్గం శాసనసభ్యులుకాగిత కృష్ణ ప్రసాద్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న యాజమాన్యానికి సిబ్బందికి నా హృదయపూర్వక నమస్కారములు తెలిపిన కాగిత .ఇక్కడ ఉన్నటువంటి విద్యార్థులకు మరియు ఇంజనీరింగ్ స్టూడెంట్స్కు ఒక లక్ష్యం ఏర్పడుచుకుంటే మన భవిష్యత్తు బాగుంటుందని మీరందరూ గుర్తుంచుకోవాలి.

# రెవిన్యూ సదస్సులు త్వరలో జరగనున్నాయని, షెడ్యూల్ ప్రకటిస్తాం

బాపట్ల, తెలంగాణ ముచ్చట్లు ఆగస్టు 13 : రెవిన్యూ సదస్సులు త్వరలో జరగనున్నాయని, షెడ్యూల్ ప్రకటిస్తామని రెవిన్యూశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఆర్ పి సుసోడియ తెలిపారు. రెవిన్యూ సదస్సుల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో మంగళవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులతో ప్రజలకు ఏంతో ప్రయోజనం చేకూరుతోందని సుసోడియ అన్నారు. ఆగస్టు 15వ తేదీ నుంచి ప్రారంభం కావాల్సిన సదస్సులు తాత్కాలికంగా వాయిదా పడ్డాయన్నారు. తదుపరి తేది ప్రకటిస్తామని చెప్పారు. అన్ని గ్రామాలలో సదస్సులు జరపడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. ఆ గ్రామానికి సంబంధించిన మ్యాప్ లు సిద్ధం చేసుకుని గ్రామాలలో ప్రదర్శించాలన్నారు. ఇందులో భాగంగానే నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ ప్రక్రియ జరగాలన్నారు. సదస్సులపై ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించాలన్నారు. వీక్షణ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జేసీ బి సుబ్బారావు, జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# అందరి చూపు కావలి వైపు

- 100 అడుగుల ఎత్తులో రెపరెపలాడనున్న మువ్వన్నెల జెండా
- కావలి పట్టణానికి ఒక గుర్తింపు కోసం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి కృషి
- సొంత నిధులతో స్వీయ పర్యవేక్షణలో పనులు చేపట్టిన ఎమ్మెల్యే
- జాతీయ భావం పెంపొందేలా జెండాతో పాటు మహనీయుల ఫోటో గ్యాలరీ

కావలి, తెలంగాణ ముచ్చట్లు : 100 అడుగుల ఎత్తులో కావలి పట్టణంలో నెలకొల్పబోతున్న జాతీయ జెండా వైపు కావలి నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలు ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు.. కావలి పట్టణంలో 100 అడుగుల ఎత్తులో జాతీయ జెండా స్థూపాన్ని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి) నెలకొల్పుతున్నారు.. ఆగష్టు 15వ తేదిన ఈ జెండాను ఆవిష్కరించునున్నారు.. ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పర్యవేక్షణలో, స్వీయ నిధులతో పనులు జరుగుతున్నాయి.. ఎక్కడ నలుగురు వ్యక్తులు గుమికూడిన ఇప్పుడు అదే చర్చగా మారింది.. కావలి పట్టణానికి ఒక గుర్తింపు తీసుకురావడానికి, విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరిలో జాతీయ భావం పెంపొందేలా ఈ స్థూపాన్ని నిర్మిస్తున్నారు. ప్రతి ఒక్కరూ ఈ ప్రదేశాన్ని సందర్శించేలా ఐ లవ్ కావలి అంటూ సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేశారు.. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, జాతిపిత మహాత్మా గాంధీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జిల్లాకు చెందిన మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, గాన గంధర్వుడు ఎస్పి బాల సుబ్రహ్మణ్యం, జాతీయగీతం రచయిత రవీంద్ర నాథ్ ఠాగూర్, మా తెలుగుతల్లి గేయ రచయిత శంకరం బాడి సుందరాచారి, వందేమాతరం గీతం రచయిత బకిమ్ చంద్ర చటర్జీ, మిస్సైల్ మ్యాన్, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జాతీయ జెండా రూప కర్త పింగళి వెంకయ్య, మొదటి తెలుగు ప్రధాని పీవి నరసింహారావు, భారతీయ సామాజిక కార్యకర్త మహాత్మా జ్యోతి రావు పూలే, ప్రముఖ సంఘ సేవకురాలు మథర్ థెరిస్సా, ఆంధ్ర రాష్ట్రం కోసం కృషి చేసి అశువులు బాసిన పొట్టి శ్రీరాములు, భారత దేశ నాల్గవ ఉప ప్రధాన మంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, మాజీ రాష్ట్రపతి నీలం సంజీవ రెడ్డి ఫొటోలతో




పాటు, కావలి అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడిన 1955 నుండి నేటి వరకు పనిచేసిన ఎమ్మెల్యేలు బత్తిన రామకృష్ణారెడ్డి, ఎల్లంపల్లి పెంచలయ్య, జి. సుబ్బులు నాయుడు, గొట్టిపాటి కొండపనాయుడు, కలికి యానాది రెడ్డి, పాతళ్లపల్లి వెంగలరావు, వంటేరు వేణుగోపాల్ రెడ్డి, మాగుంట పార్వతమ్మ, బీద మస్తాన్ రావు, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఫోటోలను, కావలి ప్రముఖులైన ప్రముఖ విద్యావేత్త డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి, కావలి ప్రాంతానికి చెందిన ప్రముఖ సినీ నటులు రాజనాల కాలేశ్వర రావు, తదితర ఫొటోలతో గ్యాలరీ ఏర్పాటు చేశారు. జాతీయ జెండా ఏర్పాటు చేసే ప్రదేశంలో మంత్రి నారా లోకేష్ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అమృత్ పథకం పైలాన్ స్థాపించగా, వైసీపీ ప్రభుత్వ హయాంలో దానిని రాత్రికి రాత్రి ధ్వంసం చేయడం జరిగింది.. కూల్చిన చోటనే నిర్మించాలనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఈ జాతీయ జెండా స్థూపాన్ని నిర్మించాడానికి పూనుకున్నారు.. వాటర్ ఫాల్, కలర్ ఫుల్ లైటింగ్, సిట్టింగ్ పాయింట్ లతో కావలి కి ఒక ఐకానిక్ ప్లేస్ గా నిలవబోతుండటంతో కావలి పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు..

# రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయితీ రాజ్, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు ఘన స్వాగతం





రేణిగుంట, తిరుపతి జిల్లా, ఆగస్ట్ 13: నేటి మంగళవారం ఉదయం 10.15 గం.లకు రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మరియు పంచాయితీ రాజ్, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ కు ఘన స్వాగతం లభించింది. ఉప ముఖ్యమంత్రికి జెసి శుభం బన్సల్, మునిసిపల్ కమిషనర్ తిరుపతి నారపు రెడ్డి మౌర్య, తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, ఆర్డీఓ లు నిషాంత్ రెడ్డి, రవి శంకర్ రెడ్డి, ఎస్ డి సి ప్రోటోకాల్ చంద్రశేఖర్ తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంతరం గౌ. ఉప ముఖ్యమంత్రి హెలికాప్టర్ లో షార్ నందు కార్యక్రమంలో పాల్గొనుటకు 10.30 గం.లకు బయల్దేరి వెళ్లారు.



# సినిమా న్యూస్



# రన్ రాజా రన్ అందం చూశారా...!



2014లో రన్ రాజా రన్ సినిమాలో శర్వానంద్ కు జోడీగా నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ సీరత్ కపూర్. ఈ అమ్మడు ఆ తర్వాత తెలుగు లో పలు సినిమాల్లో నటించింది. మొదటి సినిమాతోనే హిట్ ను సొంతం చేసుకోవడం వల్ల దశాబ్ద కాలం అయినా కూడా ఈ అమ్మడి సొంతం కంటిన్యూ అవుతోంది. చేసిన సినిమాలు కొన్ని అయినా కూడా ప్రతి సినిమా తో అలరించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తున్న ఈ అమ్మడు తెలుగు తో పాటు హిందీ సినిమాల్లో కూడా అప్పుడప్పుడు నటిస్తూ బిజీ బిజీ గా కెరీర్ లో కొనసాగుతున్న విషయం అందరికి తెలిసిందే. హీరోయిన్ గా ఒక వైపు సినిమాల్లో నటిస్తూనే మరోవైపు ఓటీటీ సినిమాలు మరియు వెబ్ సిరీస్ ల్లో కూడా నటిస్తూ ఉంది. నటిగా ఎప్పుడూ బిజీగా ఉండాలని ఆశించే ఈ అమ్మడు వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తుంది. నటిగా ప్రస్తుతం ఈ అమ్మడు ఒక హిందీ సినిమాను చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ సినిమా కి సంబంధించిన ప్రకటన త్వరలో వెల్లడి అయ్యే అవకాశం ఉందని సమాచారం అందుతోంది. సోషల్ మీడయాలో సీరత్ కపూర్ చాలా యాక్టివ్ గా ఉండి తన అందమైన ఫోటోలను మరియు వీడియోలను షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. తాజాగా మరోసారి అందమైన ఫోటోలు షేర్ చేసింది. మీరు ధరించగలిగే అత్యంత స్టైలిష్ విషయం విశ్వాసం.. అంటూ ఈ ఫోటోలతో పాటు మంచి సందేశాన్ని నెటిజన్స్ కి అందించింది. ఎంతటి ఖరీదైన ఔట్ ఫిట్ ధరించినా, స్టైలిష్ ఔట్ ఫిట్ లో కనిపించినా కూడా మనలో విశ్వాసం అనేది లేకుంటే ఆ ఫోటోలకు అందం ఉండదు అంటూ సీరత్ కపూర్ చేసిన కామెంట్ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. సీరత్ కపూర్ ఫేస్ లో చాలా కాన్ఫిడెన్స్ కనిపిస్తుందని, ఆమె అదే కాన్ఫిడెన్స్ తో ముందు ముందు కొనసాగాలి అంటూ అభిమానులు మరియు నెటిజన్స్ కోరుకుంటున్నారు. ఇక సీరత్ కపూర్ కెరీర్ విషయానికి వస్తే... 2011 రాక్‌స్టార్ సినిమాకు సీరత్ కపూర్ అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ గా పని చేసింది. సుజీత్ దర్శకత్వంలో శర్వానంద్ హీరోగా రూపొందిన రన్ రాజా రన్ సినిమా లో నటించడం ద్వారా హీరోయిన్ గా ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. వారణాసి నేపథ్యంలో సందీప్ కిషన్ హీరోగా రూపొందిన టైగర్ సినిమాలో హీరోయిన్ గా నటించింది. నాగార్జున కీలక పాత్రలో నటించిన రాజుగారి గది 2 చిత్రంలో కూడా సీరత్ కపూర్ నటించడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. అల్లు శిరీష్ తో ఒక్క క్షణం సినిమా చేస్తోంది. సినిమాలతో పాటు పలు కమర్షియల్ బ్రాండ్స్ కి అంబాసిడర్ గా పలు యాడ్స్ లో నటించింది.

## లెగ్స్ అందాలతో సాక్షి గ్లామర్ బ్లాస్ట్



మంచు మనోజ్ హీరోగా వచ్చిన పోటుగాడు సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన అందాల భామ సాక్షి చౌదరి. ఈ సినిమా పర్వాలేదనే టాక్ తెచ్చుకుంది. ఆ మూవీ చేసిన రెండేళ్ల తర్వాత అల్లరి నరేష్ హీరోగా తెరకెక్కిన జేమ్స్ బాండ్ మూవీలో ఫీమేల్ లీడ్ లో సాక్షి చౌదరి నటించింది. ఈ చిత్రంలో మాఫియా డాన్ గా ఆమె పాత్ర ఉంటుంది. యాక్షన్ సీక్వెన్స్ లలో కూడా ఆ చిత్రంలో సాక్షి నటించింది. దీని తర్వాత మళ్ళీ అల్లరి నరేష్ తోనే సెల్ఫీ రాజా మూవీలో నటించింది. ఆ మూవీ ఆశించిన స్థాయిలో మెప్పించలేదు. ఇప్పటివరకు సాక్షి చౌదరి తెలుగుతో పాటు, తమిళ్, కన్నడ భాషలలో కూడా మూవీస్ చేసింది. ఈ మూవీస్ లలో ఏవీ పెద్దగా సాక్షి చౌదరికి కమర్షియల్ సక్సెస్ ఇవ్వలేదు. చాలా సినిమాలలో ఆమె కేవలం గ్లామర్ రోల్స్ కి పరిమితం అయ్యింది. పెర్ఫార్మెన్స్ కి స్కోప్ ఉన్న క్యారెక్టర్స్ అయితే సాక్షి చౌదరి కెరియర్ లో ఆశించిన స్థాయిలో పొందలేదు. మెల్లగా ఆమెకి అవకాశాలు కూడా తగ్గిపోయాయి. చివరిగా సాక్షి చౌదరి 'నేనెవరు' అనే సినిమాలో తెలుగులో నటించింది. 2022 తర్వాత సాక్షి చౌదరి మరల బిగ్ స్క్రీన్ పై కనిపించలేదు. అయితే ఈ బ్యూటీ ఇన్ స్టాగ్రామ్ లో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా గ్లామర్ ఫొటోస్ ని షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా సాక్షి చౌదరి ఫారిన్ స్ట్రీట్ లో దిగిన ఫోటోని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసింది. ఈ ఫోటోలో సాక్షి చౌదరి వైట్ కలర్ లాంగ్ ఫ్రాక్ ధరించి ఉంది.

## పిచ్చి కూతలకు మానసికంగా కుంగిపోయాను: మలైకా



నిరంతరం గూగుల్‌లో ట్రెండింగ్ లో నిలిచే సెలబ్రిటీగా మలైకా అరోరా పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. గ్లామరస్ ఫోటోషూట్లు లేదా డేటింగ్ వార్తలతో నిరంతరం మీడియా హెడ్ లైన్స్‌లోకొస్తుంది. సోషల్ మీడియాల్లో మలైకా గురించి రకరకాల ఘాటైన వ్యాఖ్యలు నిరంతరం వైరల్ అవుతూనే ఉంటాయి. మలైకా అరోరా సోషల్ మీడియాలో తన గురించి అసహ్యకరమైన వ్యాఖ్యలను చదివిన తర్వాత తన మనోవేదన గురించి తాజా ఇంటర్వ్యూలో ఓపెనైంది. అర్జున్ కపూర్ నుంచి విడిపోయిన క్రమంలో మలైకా మరోసారి హెడ్ లైన్స్‌లోకి వచ్చింది. ఇటీవల 'హార్పర్స్ బజార్' అనే మ్యాగజైన్‌తో మాట్లాడుతూ.. తన దే 'మెస్ అప్' గురించి ప్రతికూల వ్యాఖ్యల గురించి ప్రస్థావించింది. "కొన్నిసార్లు నా గురించి అసహ్యకరంగా రాసినప్పుడు అది నా రోజును గందరగోళానికి గురి చేస్తుంది. కానీ నేను శబ్దాన్ని నిరోధించడంలో మెరుగ్గా ఉన్నాను. యోగా, ధ్యానం సాధన చేయడం, సమయానికి భోజనం నిద్ర వంటి వాటిని బ్యాలెన్స్ చేస్తూ.. మానసికంగా దృఢంగా నన్ను నేను తిరిగి ఆవిష్కరించుకోగలిగేందుకు చాలా కృషి చేస్తాను" అని చెప్పింది. అయితే మలైకాను ఇన్ని ప్రతికూలత మధ్య కూడా సోషల్ మీడియాలో తన ఫిట్‌నెస్, స్టైల్ కంటెంట్ ని అభినందించేవారు కూడా ఉన్నారు. మీరు 48 ఏళ్ల వయస్సులో అద్భుతంగా కనిపిస్తున్నారు అని ఎవరైనా చెప్పినప్పుడు, అది అద్భుతంగా అనిపిస్తుందని, దానిని ఇతరులు అవమానకరమైన రీతిలో అర్థం చేసుకున్నారని నేను అనుకోను అని మలైకా అన్నారు. నిజానికి మలైకా- అర్జున్ కపూర్ జంట విడిపోయారనే పుకార్లు మొదలయ్యాక మలైకా తన మానసిక స్థితిని బహిర్గతం చేస్తూనే ఉంది. గత నెలలో మలైకా జుహు నివాసంలో అర్ధరాత్రి పుట్టినరోజు వేడుకలకు అర్జున్ అటెండ్ కాకపోవడంతో అది అభిమానులను ఆందోళనకు గురిచేసింది. సోషల్ మీడియాలోను ఇద్దరూ దూరంగా ఉన్నారు. దీంతో వారు విడిపోయారనే ఊహాగానాలు మొదలయ్యాయి. తరువాత మలైకా ఒక ఈవెంట్‌లో అర్జున్ నుంచి దూరంగా ఉండటంతో మరోసారి విడిపోవడాన్ని ధృవీకరించారు. ఈ నెల ప్రారంభంలో మలైకా జీవితంలో సమతుల్యతను కాపాడుకోవడం గురించి మాట్లాడటం అందరినీ ఆకర్షించింది. ప్రతి ఒక్కరూ తమ సొంత నిబంధనల ప్రకారం తమ జీవితాలను గడపాలని.. ఇతరులు మీ జీవన విధానాన్ని నియంత్రించకూడదని మలైకా ఇందులో పేర్కొంది. 'మీరు చేసే ప్రతి పనిలో బ్యాలెన్స్ కీలకం. రాత్రంతా డ్యాన్స్ చేయండి.. మరుసటి రోజు యోగా చేయండి. వైన్ తాగండి కానీ మీ గ్రీన్ జ్యూస్ మర్చిపోకండి. మీ హృదయం కోరుకున్నప్పుడు చాక్లెట్ మీ శరీరానికి అవసరమైనప్పుడు కాలే సలాడ్ తినండి. శనివారం హైహీల్స్ ధరించండి.. ఆదివారం చెప్పులు లేకుండా నడవండి. ఎక్కువ తక్కువలతో జీవించండి. కదలండి .. నిశ్చలంగా ఉండండి. మీరు ఎవరో అన్ని వైపులా ఆలింగనం చేసుకోండి! అని కవితాత్మకంగా తన మనోభావాలను రాసింది మలైకా. మీ స్వంత నియమాలను రూపొందించుకోండి. మీ స్వంత మార్గాన్ని అనుసరించండి. ఇతరుల ప్రకారం ఎలా జీవించాలో ఎవరినీ చెప్పనివ్వవద్దు! అని మలైకా నోట్ లో రాసింది.

## 108 రోజులుగా అదే సన్నజాజి నడుము



ట్యాలెంటెడ్ హీరో నిఖిల్ సరసన స్వయంభులో నటిస్తోంది సంయుక్త మీనన్. ప్రతిభతో మెరిసిపోయే ఈ బ్యూటీ సౌత్‌లో బ్యాక్ టు బ్యాక్ బ్లాక్‌బస్టర్స్‌తో అందరి దృష్టిని ఆకర్షించింది. జాతీయ అవార్డ్ గ్రహీత ధనుష్ తో కలిసి సర్ (వాతి) లో.. కళ్యాణ్ రామ్ తో బింబిసార .. సాయిధరమ్ తేజ్ తో విరూపాక్ష లో నటించింది. ఇవన్నీ విజయాలు సాధించడమే గాక నటిగా తనకు మంచి పేరు తెచ్చాయి. వరుస విజయాలతో దూకుడు మీదున్న సంయుక్త నిరంతర ఫోటోషూట్లు స్పెషల్ ట్రీట్ గా మారాయి. సంయుక్త తాజాగా తన ఫిట్ అండ్ ఫ్యాబ్ లుక్ కి సంబంధించిన ఫోటోని షేర్ చేయగా అది అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. ఈ బ్యూటీ జిమ్ లో ప్రత్యేకించి తన నడుము సైజ్ ఏ మేరకు తగ్గిందో పరిశీలిస్తోంది.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in "Mail I'd: telanganamuchatlu.in@gmail.com